

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

రాష్ట్ర ప్రయోజనాలే ఏకైక ఎజెండాగా ఎన్డీయేలో చేరాం. లోక్‌సభలో బలమైన గళం వినిపిస్తూ రాష్ట్రం కోసం పోరాడగల నేతలనే అభ్యర్థులుగా నిలబెడుతున్నాం. లోక్‌సభకు 13 మంది టీడీపీ అభ్యర్థులు, 11 అసెంబ్లీ సీట్లకు కూడా అభ్యర్థులను ప్రజాభిప్రాయంతో ఎంపిక చేశాం. త్వరలోనే సైకో పాలన పోయి... సైకిల్ పాలన రావాలి. - నారా చంద్రబాబునాయుడు

పెనుశిల లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న చంద్రబాబు
2

వైసీపీ తొత్తులైన అధికారులపై చర్యలు తీసుకోండి: వర్ల, బొండా
9

ఎన్ని తాయిలాలిచ్చినా జగన్‌రెడ్డిని మహిళలు నమ్మరు - సునీత
11

# బీసీలకు పెద్దపీట



## తెదేపా అభ్యర్థుల మూడో జాబితా విడుదల

- 13 లోక్ సభ, 11 శాసనసభ అభ్యర్థుల ప్రకటన
- మొత్తం జనరల్ స్థానాల్లో 55 శాతం సీట్లు బీసీలకే
- హిందూపూర్ లోక్ సభ స్థానానికి బీకే పార్థసారధి, బాపట్ల - కృష్ణప్రసాద్
- ఏలూరు - పుట్టా మహేష్ యాదవ్, కర్నూలు -నాగరాజు
- పెనమలూరు - బోడే ప్రసాద్, నరసరావుపేట - డాక్టర్ అరవిందబాబు
- చీరాల - మాలకొండయ్య యాదవ్, సర్వేపల్లి - సోమిరెడ్డి, మైలవరం - వసంత
- అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు

2

రాష్ట్రం కోసమే

## ఎన్డీఏలో చేరాం

### ప్రజలు దీవించాలి: చంద్రబాబు

రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ఏకైక అజెండాగా ఎన్డీఏలో చేరామని టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పారు. తెలుగుదేశం పార్టీ మూడో జాబితాను శుక్రవారం చంద్రబాబు విడుదల చేశారు. పార్లమెంటులో బలమైన గళం వినిపిస్తూ... రాష్ట్రం కోసం పోరాడగల నాయకులనే అభ్యర్థులుగా నిలబెడుతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పార్లమెంటుకు పోటీ చేసే 13 మంది తెలుగుదేశం అభ్యర్థులను, వీరితో పాటు మరో 11 అసెంబ్లీ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రజాభిప్రాయం మేరకు ఎంపిక చేసి ప్రకటిస్తున్నామని చెప్పారు. ప్రజలారా దీవించండి అంటూ ట్వీట్ చేశారు.

# కష్టంలో తోడుంటాం



- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- బద్వేల్ నియోజకవర్గంలో 'నిజం గెలవాలి'

- వివరాలు 3 పేజీలో..



దేశానికే ఆదర్శంగా

## అమరావతిని తీర్చిదిద్దుతాం

బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత

4

# బ్రెజిల్-వైసీపీ-వైజాగ్ డ్రగ్స్ రూట్



- డ్రగ్స్‌తో కూడిన రొయ్యల మేతను దిగుమతి చేసింది వైసీపీ నేత సోదరుడు
- వైసీపీ పెద్దల జోక్యంతో సీబీఐ సోదాను అడ్డుకున్న రాష్ట్ర పోలీసులు
- బ్రెజిల్ మూలాలను వెల్లడించిన విజయసాయిరెడ్డి శుభాకాంక్షల సందేశం
- విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.50 వేల కోట్లుగా అంచనా
- రాష్ట్రంలో మత్తు సామ్రాజ్య విస్తరణకు బాధ్యత జగన్‌రెడ్డిదే
- యువతను డ్రగ్స్‌కు బానిసలు చేయటంపై తెదేపా నేత పట్టాభి ఆగ్రహం

7

## మైనార్టీలకు రక్షణ, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

రచ్చబండ సభల్లో యువనేత లోకేష్ భరోసా

6

## తేదేపా ఎన్నికల వర్క్ షాప్ నేడే

2

# బీసీలకు పెద్దపీట

## తెదేపా అభ్యర్థుల మూడో జాబితా విడుదల

- 13 లోక్ సభ, 11 శాసనసభ అభ్యర్థుల ప్రకటన
- మొత్తం జనరల్ స్థానాల్లో 55 శాతం సీట్లు బీసీలకే
- హిందూపూర్ లోక్ సభ స్థానానికి బీకే పార్థసారధి, బాపట్ల-కృష్ణప్రసాద్
- ఏలూరు-పుట్టా మహేష్ యాదవ్, కర్నూలు-నాగరాజు
- పెనమలూరు-బోడే ప్రసాద్, నరసరావుపేట- డాక్టర్ అరవిందబాబు
- చీరాల-మాలకొండయ్య యాదవ్, సర్వేపల్లి-సోమిరెడ్డి, మైలవరం-వసంత
- అభ్యర్థులను ప్రకటించిన చంద్రబాబు

రాష్ట్రంలో మే 13న జరగనున్న ఎన్నికల్లో 13 లోక్ సభ స్థానాలకు, 11 శాసనసభ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులతో తెలుగుదేశం పార్టీ మూడో జాబితాను విడుదల చేసింది. దీంతో ఇప్పటివరకు 139 అసెంబ్లీ స్థానాలకు, 13 లోక్ సభ స్థానాలకు తెదేపా అభ్యర్థులు ఖరారయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు అభ్యర్థుల మూడోజాబితాను శనివారం నాడు విడుదల చేశారు. ఇక 5 అసెంబ్లీ, 4 లోక్ సభ స్థానాలకు మాత్రమే పార్టీ అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది.

### లోక్ సభ అభ్యర్థులు

శ్రీకాకుళం - కింజరాపు రామ్మోహన్‌నాయుడు (బీసీ), విశాఖపట్నం-మాత్కుమిల్లి భరత్, అమలాపురం (ఎస్సీ) - గంటి హరీష్ మాథుర్, ఏలూరు - పుట్టా మహేష్ యాదవ్(బీసీ), విజయవాడ-కేశినేని శివనాథ్ (చిన్ని), గుంటూరు - పెమ్మసాని చంద్రశేఖర్, నరస రావుపేట - లావు శ్రీకృష్ణదేవరాయులు, బాపట్ల(ఎస్సీ)- టి. కృష్ణప్రసాద్, నెల్లూరు - వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు (ఎస్సీ)-దగ్గుమళ్ల ప్రసాదరావు, కర్నూలు- బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు-బీసీ), నంద్యాల - బైరెడ్డి శబరి, హిందూపూర్ - బీకె పార్థసారధి (బీసీ)

### శాసనసభ అభ్యర్థులు

9 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలోని 11 శాసన సభ స్థానాలకు చంద్రబాబు అభ్యర్థులను ప్రకటించారు.

శ్రీకాకుళం లోక్ సభ నియోజకవర్గం పరిధిలో 3శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు... పలాస-గౌతు శిరీష(బీసీ), పాతపట్నం-మామిడి గోవింద్‌రావు (బీసీ), శ్రీకాకుళం-గొండు శంకర్(బీసీ). విశాఖపట్నం లోక్ సభ స్థానం పరిధిలోని శృంగవరపు కోట - కోళ్ల లలితా కుమారి(బీసీ) బీ కాకినాడ సిటీ- వనమాడి వెంకటేశ్వరరావు(బీసీ), అమలాపురం(ఎస్సీ) - అయితాబత్తుల ఆనందరావు, పెనమలూరు - బోడె ప్రసాద్, మైలవరం - వసంత వెంకట కృష్ణప్రసాద్, నరసరావుపేట - డాక్టర్ చదలవాడ అరవిందబాబు (బీసీ), చీరాల - మద్దులూరి మాలకొండయ్య యాదవ్ (బీసీ), సర్వేపల్లి - సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

వైసీపీ నుంచి తెదేపాలో చేరిన లోక్‌సభ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శాసనసభ సభ్యుడు వసంత వెంకటకృష్ణ ప్రసాద్‌లకు వారివారి స్థానాల్లో తెదేపా టికెట్లు కేటాయించింది.

### సగానికి పైగా అభ్యర్థులు బీసీలే

తెదేపా అభ్యర్థులను ప్రకటించిన మూడో జాబితాలో లోక్‌సభ, శాసనసభలకు కలిపి మొత్తం 24 మంది అభ్యర్థులున్నారు. 13 లోక్ సభ స్థానాల్లో 3, 11 శాసనసభ స్థానాల్లో 1 ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి. రెండు చట్టసభలకు కలిపి మిగిలిన 20 జనరల్ స్థానాల్లో తెదేపా బీసీలకు పెద్దపీట వేసింది.

10 జనరల్ అసెంబ్లీ స్థానాల్లో 7 సీట్లను తెదేపా బీసీలకు కేటాయించి 70 శాతం సీట్లలో వారికి ప్రాధాన్యం ఇచ్చింది. 10 జనరల్ లోక్ సభ స్థానాల్లో 4 చోట్ల బీసీ అభ్యర్థులను బరిలోకి దించి 40 శాతం స్థానాలను వెనుకబడిన తరగతులకు కేటాయించింది.

మూడో జాబితాలో మొత్తం 20 జనరల్ స్థానాల్లో లోక్ సభ, శాసనసభలకు కలిపి 11 సీట్లు బీసీలకు కేటాయించి.. మొత్తంమీద జనరల్ స్థానాల్లో 55 శాతం సీట్లలో వెనుకబడిన తరగతులవారికి తెదేపా పెద్దపీట వేసింది.

### అభ్యర్థుల వయస్సు

| క్రసం. | వయస్సు | సంఖ్య |
|---|---|---|
| 1 | 25 - 35 | 02 |
| 2 | 36 - 45 | 05 |
| 3 | 46 - 60 | 02 |
| 4 | 61 - 75 | 04 |
| | మొత్తం | 13 |

### అభ్యర్థుల విద్యార్హత

| విద్యార్హత | సంఖ్య |
|---|---|
| ఐపిఎస్ / ఐఆర్ఎస్ | 02 |
| ఎంబిబిఎస్ | 02 |
| పోస్ట్ గ్రాడ్యుయేట్ | 03 |
| అండర్ గ్రాడ్యుయేట్ | 06 |
| | |
| మొత్తం | 13 |

### పురుషులు / మహిళలు

| క్రసం. | పురుషులు/మహిళలు | సంఖ్య |
|---|---|---|
| 1 | పురుషులు | 12 |
| 2 | మహిళలు | 01 |
| | మొత్తం | 13 |

## తేదేపా ఎన్నికల వర్క్ షాప్ నేడే

రాష్ట్రంలో మే నెలలో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ప్రయోజనార్థం పార్టీ నేడు విజయవాడలో వర్క్ షాప్ నిర్వహించనుంది. లోక్ సభ, శాసనసభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు, ఇతర అగ్ర నాయకులు ఈ వర్క్ షాపులో పాల్గొంటారు.

రానున్న 25 రోజుల్లో అభ్యర్థులు, పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాల ప్రణాళిక, ఇతర సంబంధిత ప్రధాన విషయాలపై తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఒక వివరణాత్మక ప్రజెంటేషన్ ద్వారా అభ్యర్థులకు తెలియజేస్తారు. ఒకవిధంగా ఈ వర్క్ షాపు ఎన్నికల సన్నాహక సభగా ఉపయోగపడుతుందని పార్టీ నాయకుల అభిప్రాయం.

రానున్న ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలను సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడానికి, అభ్యర్థులకు మరియు నాయకులకు తగిన సూచనలు, సలహాలు అందించేందుకు అధ్యక్షులు చంద్రబాబు ఒక "వార్ రూమ్" ను ఏర్పాటు చేయనున్నారు. దీని పనితీరు, విధివిధానాలను కూడా ఆయన వివరిస్తారు.

అభ్యర్థులతో పాటు ఎన్నికల కోసం వారు ప్రత్యేకంగా నియమించుకున్న నలుగురు మేనేజర్లు కూడా ఈ వర్క్ షాప్‌కు హాజరవుతారు. ఎన్నికల ప్రవర్తనా నియమావలి, అభ్యర్థులకు ఉండే హక్కులు, అధికార పార్టీ కుట్రలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఎన్నికల్లో ప్రచారం, నామినేషన్ల దాఖలు వంటి అంశాలపైనా వర్క్ షాప్ లో చర్చిస్తారు. మొత్తం ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు అనుసరించాల్సిన పద్ధతులను, వ్యూహాలను ఈ సమావేశంలో వివరిస్తారు. జనసేన, బీజేపీల నుంచి ఆ పార్టీల రాష్ట్ర స్థాయి నాయకులు కూడా ఒక్కొక్కరు చొప్పున ఈ వర్క్ షాప్ లో పాల్గొంటారు. ఉదయం వర్క్ షాప్ ను ఉద్దేశించి టీడీపీ అధినేత ప్రసంగం ఉంటుంది. ఈ ప్రారంభోపన్యాసానికి మీడియాకు అనుమతి ఉంటుంది.

## రాష్ట్రానికి మంచి జరగాలని ప్రార్థించా

### పెనుశిల లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న చంద్రబాబు





ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని పెంచలకోనలో శ్రీపెనుశిల లక్ష్మీ నరసింహస్వామి వారిని టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం దర్శించుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి, ప్రజలకు అంతా మంచి జరగాలని స్వామి వారిని ప్రార్థించానని తెలిపారు. అడవులు, కొండల మధ్య కొలువైన స్వామివారి దర్శనం ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందన్నారు. ప్రజల కోసం పోరాడే శక్తిని, పనిచేసే సామర్థ్యాన్ని ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నానని చంద్రబాబు ఎక్స్ వేదికగా తెలిపారు.

# కష్టంలో తోడుంటాం

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- నాలుగు కుటుంబాలకు పరామర్శ
- రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- బద్వేల్ నియోజకవర్గంలో 'నిజం గెలవాలి'






బద్వేల్(చైతన్యరథం): టీడీపీని కార్యకర్తలు తమ కన్నబిడ్డల్లాంటివారని పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. వారి కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకునేందుకు తాము ఎంత దూరమైనా వెళతామన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా శుక్రవారం కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో ఆమె పర్యటించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, ఆర్థికసాయం అందించేందుకు నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం బద్వేల్ నియోజకవర్గంలో నాలుగు కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించి రూ. 3 లక్షల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. తనను చూసి భావోద్వేగానికి గురైన కార్యకర్తల కుటుంబ సభ్యులను భువనేశ్వరి ఊరడించారు.

తొలుత బద్వేల్ నియోజకవర్గం, గుంటపల్లి గ్రామం, బి. కోడూరులో గత ఏడాది సెప్టెంబర్ 23న మృతి చెందిన ఓబుల్ రెడ్డి (45) కుటుంబాన్ని, తరువాత కలసపాడు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామం లో గత ఏడాది సెప్టెంబర్ 26న నల్లగుండ్ల వెంకటయ్య (65) కుటుంబాన్ని, ఆనంతరం అదే మండలం తెల్లపాడు గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 26న మృతి చెందిన బసిరెడ్డి చెంచిరెడ్డి (52) కుటుంబాన్ని, చివరగా అదే మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో గత ఏడాది సెప్టెంబర్ 26న మృతి చెందిన సగిలి డేవిడ్ (47) భువనేశ్వరి పరామర్శించారు.

# 100రోజుల్లో డ్రగ్స్, గంజాయి ముఠాలపై ఉక్కుపాదం!

- జె-గ్యాంగ్ ధనదాహంతో ఒకతరం నాశనం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

మంగళగిరి (చైతన్యరథం): విశాఖతీరంలో 25వేల కిలోల డ్రగ్స్ పట్టు బడ్డాయన్న వార్తతో యావత్ భారతదేశం నివ్వెరపోయిందని, జగన్ అండ్ కో ధన దాహంతో ఒకతరం మొత్తం నాశనమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని యువనేత నారా లోకేష్ ఆందోళన వ్యక్తంచేశారు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో డ్రగ్స్, గంజాయి ముఠాలపై ఉక్కుపాదం మోపు తామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళగిరి నియోజకవర్గం డోలాస్ నగర్ రచ్చబండ సభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్ నేతృత్వంలోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేంగిపోతున్నా యన్నారు.

విశాఖ,తూర్పుగోదావరి ఏజన్సీలో ఎమ్మెల్సీ అనంతబాబు నేతృత్వంలోని గంజాయి మాఫియా రాష్ట్రంతోపాటు దేశం లోని ప్రధాన నగరాలకు గంజాయిని సర ఫరా చేస్తోంది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టు బడినా దాని మూలాలు ఏపీలోనే ఉండటం ఇందుకు నిదర్శనం. యువగళం పాదయాత్ర సందర్భంగా చంద్రగిరి లో ఓ తల్లి నన్ను కలిసింది, వైసీపీ నాయకులు తన బిడ్డను గంజాయికి బానిసగా మార్చి శారీరకంగా వాడుకున్నారని కన్నీరుమున్నీరైంది. తనబిడ్డను గంజాయి నుంచి బయటకి తేవడానికి సహాయం అందించా లని, లేకపోతే ఆమెను తన చేతులతోనే చంపేస్తానని ఆ తల్లి చెప్పింది, లేకపోతే తన ఇద్దరు బిడ్డలు కూడా గంజాయికి బానిసలుగా మారి తన దక్కరని ఆ తల్లి చెప్పిన మాటలు విని నేను తీవ్ర మనోవేదనకు గురయ్యాను. ఆ తల్లికి వచ్చిన కష్టం రాష్ట్రంలో మరెవరికీ రాకూడదని ఆనాడే నిర్ణయించుకున్నానని లోకేష్ పేర్కొన్నారు.



**నిజం గెలవాలి గూడూరు, సర్వేపల్లి నియోజకవర్గాల షెడ్యూల్ 23-03-2024...**

ఉదయం 9:00 - మహిళా శ్రామిక శక్తితో భువనమ్మ మాటామంతి కార్యక్రమం

10:30- గూడూరు నియోజకవర్గం, వాకాడు మండలం, తిరుమూరు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

మధ్యాహ్నం 12:30 - సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, పుంజులూరుపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

1:30 - సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండలం, కురిచెర్లపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

సాయంత్రం 4:30 - భువనమ్మ రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు.

## కోడ్ ఉల్లంఘన: దేవస్థానం ఉద్యోగిపై వేటు

ఏలూరు: ద్వారకాతిరుమల దేవస్థానం లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు పడింది. కోడ్ ఉల్లంఘిస్తూ వైసీపీ కరపత్రాలు పంపిణీచేయటంతో కేశ ఖండనశాల సూపరింటెండెంట్‌ను ఈవో త్రినాథరావు సస్పెండ్ చేశారు. సంబంధిత ఏఈఓను సంజాయిషీ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

**దేవస్థానంలో వైకాపా ఎన్నికల ప్రచారం**

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న దేవస్థానంలో అధికార వైకాపా నేతలు ఎన్నికల నిబంధనలకు ఉల్లంఘించి ప్రచారం నిర్వహించారు. దేవ స్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు యానాదయ్య శుక్రవారం దేవస్థానం కేశఖండనశాలలో క్షురకులను కలిసి వైకాపాకు ఓటువేసి జగన్‌ను గెలిపించాలని కోరారు. వైకాపా సిద్ధం పేరుతో ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. అలయంలో ఎన్నికల ప్రచారం చేయడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ఈవో మొదటి నుంచి ఈవో వైకాపాకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో వైకాపా ఎంపీ పుట్టినరోజు సంద ర్భంగా ఆ పార్టీ కార్యకర్తలకు దేవస్థానంలో భోజనాలు ఏర్పాటు చేయడంపై కూడా ఈవో ఆరోప ణలు ఎదుర్కొన్నారు. ఇటీవల ఉన్నతాధి కారులు ఈవోను బదిలీ చేసినా వైకాపా నేతల అండదండలతో రద్దు చేయించు కోగలిగారు.

# టీడీపీ నేత కందికుంటకు భారీ ఊరట

*- కేసు కొట్టేసిన తెలంగాణ హైకోర్టు*

అనంతపురం: టీడీపీ నాయకుడు, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు శు క్రవారం కొట్టివేసింది. 1999, 2003లో నకిలీ డీడీలతో బంగారం కొనుగోలు చేశారని... కందికుంట వెంకటప్రసాద్‌పై సీబీఐ రెండు కేసులు నమోదు చేసింది. ఒక కేసులో ఐదు సంవత్సరాలు... మరో కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ అప్పట్లో నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే సీబీఐ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ కందికుంట తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరగగా.. కందికుంటకు అనుకూలంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది. దీంతో వెంకట ప్రసాద్‌పై కేసులు కొట్టివేయడంతో ఆయన అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

హైదరాబాద్ సనత్‌నగర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు డీడీల విషయంలో అవకతవకలు జరిగాయని కందికుంటపై సీబీఐ కేసు నమోదు చేసింది. డీడీలకు సంబంధించి రూ.8.29 కోట్లు కాజేశారనే కేసులో సీబీఐ కోర్టు కందికుంటకు ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.13 లక్షల జరిమానా విధించింది. అలాగే హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఉన్న ఎస్‌బీఐ హుస్సేన్ అలం బ్రాంచ్‌లో కూడా నకిలీ డీడీలకు సంబంధించి మరో రూ.3.20 కోట్లు మోసగించారని సీబీఐ కోర్టు కందికుంటకు ఐదేళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ కందికుంట తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. అయితే కేసు కోర్టులో ఉండగానే 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు హైకోర్టు అనుమతించింది. అయితే దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఓ న్యాయవాది సుప్రీంలో పిటిషన్ వేయగా.. ఈ కేసులో తెలంగాణ హైకోర్టులో తేల్చుకోవాలని ఉన్నతన్యాయస్థానం స్పష్టం చేసింది. చివరకు తెలంగాణ హైకోర్టులో విచారణకు రాగా.. కందికుంట వెంకటప్రసాద్‌కు అనుకూలంగా న్యాయస్థానం తీర్పునిచ్చింది.

చైతన్యరథం

# దేశానికే ఆదర్శంగా అమరావతిని తీర్చిదిద్దుతాం



- పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- అమరావతి అభివృద్ధి ఆగిపోవడానికి ఆర్కేనే కారణం
- బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత

మంగళగిరి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే దేశంలోనే నెం.1గా అమరావతిని తీర్చిదిద్దుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని లక్ష్యంతో చంద్రబాబు అమరావతిని అభివృద్ధి చేస్తే ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కేసులు వేసి అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణంలోని పీఈపీఎల్ శ్రీ బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్‌లో బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమం ద్వారా అక్కడ నివాసితులను శుక్రవారం లోకేష్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2014లో రాష్ట్ర విభజన ఆంధ్రులు కోరుకున్నది కాదు. రాజకీయాల కోసం అడ్డగోలుగా విభజించారు. ఆరుదశాబ్దాలు కలసి అభివృద్ధి చేసుకున్న హైదరాబాద్‌ను వదలి కట్టుబట్టలతో ఆనాడు బయటకు వచ్చాం. క్లిష్టపరిస్థితుల్లో సీఎం అయిన చంద్రబాబు అన్నివిధాలా ఆలోచించి అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని నినాదంతో ఆనాడు అమరావతిని అందరి ఆమోదంతో రాజధానిగా ఏర్పాటుచేసుకున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణకు పెద్దపీట వేశాం. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ కూడా ఆనాడు అమరావతి రాజధానికి అంగీకరించి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. అధికారంలోకి వచ్చాక మాటతప్పి మడమతిప్పి మూడు ముక్కలాట పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. అమరావతిలో ఎక్కడి పనులను అక్కడే నిలిపివేశారు. ఉద్యోగాల కోసం మన బిడ్డలు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నయ్ ప్రాంతాలకు వలసవెళ్లాల్సిన దుస్థితి కల్పించారని మండిపడ్డారు. రాష్ట్రప్రజలు ఒక్క ఛాన్స్ మాయలో జగన్‌కు ఓటువేశారు. వైసీపీ వచ్చిన తర్వాత అమరావతిని విధ్వంసం చేశారు. ఇక్కడ పనులు ఆగిపోవడానికి ఈ ప్రాంత ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డే కారణం. కేసులు వేసి రాజధాని ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఒక్క పరిశ్రమ రాలేదు. ఉపాధి కోసం మన ప్రాంత యువత హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వెళ్లే పరిస్థితి నెలకొంది. ప్రజాప్రభుత్వం వచ్చాక అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తాం. మన ప్రాంతంలోనే పరిశ్రమలు ఏర్పాటుచేసి పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

## బ్లాక్ డెవలప్‌మెంట్ మోడల్‌తో అభివృద్ధి!

2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు నేను మంగళగిరికి వచ్చా. 5,350 ఓట్ల తేడాతో ఓడిపోయాను. అప్పటి నుంచి కసి, పట్టుదలతో నియోజకవర్గంలోనే ఉండి పనిచేస్తున్నా. ప్రతిపక్షంలో ఉన్నా సొంత నిధులతో 29 సంక్షేమ. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యా. ప్రతిపక్షంలోనే ఇక్కడకు రెండు ఐటీ కంపెనీలు తీసుకువచ్చి 150 మందికి ఉద్యోగాలు కల్పించాం. నన్ను, గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. డబుల్ ఇంజన్ లా పనిచేసి మంగళగిరి రూపురేఖలు మారుస్తాం. బ్లాక్ డెవలప్‌మెంట్ విధానంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పార్కులు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తాం. ప్రతి గడపకు సురక్షితమైన తాగునీరు అందిస్తాం. మంగళగిరి మీదుగా వెళ్లే బస్సులు, రైళ్లు ఇక్కడ ఆగే విధంగా చర్యలు తీసుకుంటాం. మంగళగిరిని గోల్డ్ క్లస్టర్‌గా మారుస్తాం.

## బిడ్డల భవిష్యత్తుకు బాబును గెలిపించాలి: పెమ్మసాని

గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఈసారి అధికారమార్పిడి కేవలం రాజకీయంగా అధికార మార్పిడికి సంబంధించి నది కాదు.. ఐదు కోట్ల ప్రజల భవిష్యత్‌కు సంబంధించినది. అమరావతిని కాపాడు కోవడానికి, చదుకున్న బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలి. ఇవాళ హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందంటే అందుకు కారణం చంద్రబాబునాయుడు విజనే కారణం. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి కూడా అభివృద్ధి చెంది ఉండేది. రాష్ట్రానికి మధ్యలో ఉండి, నీటి వనరులు ఉన్నాయని ఆనాడు అమరావతిని రాజధానిగా చేశారు. వైసీపీ వచ్చిన తర్వాత అంతా నాశనం చేశారు. డబ్బు, పదవుల కోసం నేను రాజ కీయాల్లోకి రాలేదు. గుంటూరు ప్రజలకు సేవ చేసేందుకే వచ్చా. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాం. ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించి లోకేష్‌ను, నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలి.

## మంగళగిరిలో ఒకతరం భవిష్యత్ దెబ్బతింది: చిల్లపల్లి

మంగళగిరి జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వైసీపీ విధ్వంసక విధానాలతో మంగళగిరిలో ఒకతరం భవిష్యత్ దెబ్బతింది. పెట్టుబడులు, పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లాయి. సంపద సృష్టించే వారిని తరిమికొట్టారు. విచ్ఛిన్న శక్తులకు అడ్డుకట్టపడాలంటే లోకేష్, పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలి. మంగళగిరి రైల్వే స్టేషన్, బస్టాండ్ లో అన్ని ట్రైన్లు, బస్సులు ఆగేవిధంగా చూడాలి. లోకేష్ వినూత్న రీతిలో రచ్చబండ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకోవడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా పీఈపీఎల్ బాలాజీ ఫార్చ్యూన్ టవర్స్ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. విజయవాడ-గుంటూరుని హైదరాబాద్-సికింద్రాబాద్ మాదిరి జంటనగరాలుగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి కారణంగా ఏం కోల్పోయామో గ్రహించాం. 2024లో లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. మంగళగిరి రైల్వే స్టేషన్ లో వివిధ రైళ్లకు స్టాప్ లేదని, బస్టాండులో కూడా రాత్రి 8తర్వాత బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వచ్చా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



## తెలుగుజాతిని నెం.1గా నిలపడమే చంద్రబాబు విజన్!

- రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేశారు
- జగన్ విధ్వంసక పాలనతో 30ఏళ్లు వెనక్కి వెళ్లిన ఏపీ

మంగళగిరి (చైతన్యరథం): ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా నెం.1గా నిలపాలన్నదే టీడీపీ అధినేత చంద్రబాబు ఆలోచన అని, ఇందుకోసం ఆయన అహర్నిశలు కృషిచేస్తూనే ఉంటారని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పీఈపీఎల్ టవర్స్ అపార్ట్‌మెంట్ వాసులతో యువనేత శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఆయనకు జగన్ లా డబ్బు సంపాదించాలన్న కోరిక ఉంటే అనాడే వెయ్యి ఎకరాలు కొనేసి ఉండేవారన్నారు.

కుల,మతాలకు అతీతంగా పనిచేసేవారిని చంద్రబాబు ప్రోత్సహిస్తారని, నాడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు హైదరాబాద్‌లో ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్కే సోదరుడు అయోధ్యరామిరెడ్డికి చెందిన రాంకీ సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ సంస్థను ప్రోత్సహించింది చంద్రబాబేనని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయారు, ఈ విషయంలో అనాడే బాబుకు స్పష్టమైన విజన్ ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల విధ్వంసక పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన చెందారు. కులం, మతం, ప్రాంతం పేరుతో గత ఎన్నికల్లో జగన్ లబ్ధిపొందారు, కుట్రపూరిత రాజకీయాలతో సమాజం నిట్టనిలువునా చీల్చిపోయింది. ప్రతిపక్షనేతలను బూతులు తిట్టేవారికి మంత్రి పదవులు, ఎమ్మెల్యే, ఎంపీ టిక్కెట్లు ఇస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఏనాడూ హత్యారాజకీయాలను ప్రోత్సహించలేదు, కత్తిపట్టిన వాడు కత్తితోనే పోతాడనే నానుడిని ఆయన బలంగా విశ్వసిస్తారు.





చంద్రబాబును అరెస్టు చేస్తే 80దేశాల్లో తెలుగువారు ఆందోళనల్లో పాల్గొన్నారు, హైదరాబాద్‌లో 45వేల మంది రోడ్లపైకి వచ్చి ఆయనకు సంఘీభావం తెలిపారు. పవన్ కళ్యాణ్ ను రెచ్చగొట్టి పొత్తును విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయత్నించారు. సాధ్యం కాకపోయే సరికి ముసుగుతీసేసి వైసీపీలో చేరారు. అటువంటి నేతలకు విశ్వసనీయత ఏముంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రజలంతా చంద్రబాబు నాయకత్వాన్ని బలపర్చాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తిచేశారు.

చైతన్యరథం

# అభివృద్ధి పేరుచెబితే
# మంగళగిరి గుర్తొచ్చేలా చేస్తా!

**అందుబాటులో ఉండి సేవచేస్తా... ఆశీర్వదించండి - తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ వరుస భేటీలు**





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించండి... అభివృద్ధి పేరుచెబితే మంగళగిరి గుర్తొచ్చేలాచేస్తా...అందరికీ అందుబాటులో ఉండి సేవలందిస్తా... కుటుంబ సభ్యుడి లా తనను ఆశీర్వదించాలని యువనేత నారా లోకేష్ కోరారు. మంగళగిరి నియోజకవర్గంలో పలువురు తటస్థ ప్రముఖులను యువనేత లోకేష్ శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తాను విజయం సాధించాక మంగళగిరిని ఆదర్శంగా తీర్చి దిద్దడానికి అవసరమైన ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. తొలుత మంగళగిరి 29వవార్డుకు చెందిన ముస్లిం ప్రముఖుడు షేక్ మౌలాలి ఇంటికివెళ్లారు. వారి కుటుంబసభ్యులు యువనేత లోకేష్‌కు పుష్పగుచ్ఛాలను అందించి ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...ముస్లిం సోదరుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, గత ప్రభుత్వంలో రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీవిద్యతోపాటు షాదీ ఖానాల నిర్మాణం చేపట్టామని చెప్పారు. వైసీపీ నేతలు వేధింపులకు గురిచేసి పలమనేరులో పదోతరగతి విద్యార్థిని మిస్బాను ఆత్మహత్య చేసుకునేలా పరిస్థితి తీసుకువచ్చారు. నంద్యాలలో అబ్దుల్ సలామ్‌పై దొంగ ముద్ర వేయడం వేయడంతో కుటుంబసభ్యులతో ఆత్మహత్య చేసుకున్నారు. రాబోయే ప్రజా ప్రభుత్వం ముస్లింలకు రక్షణ కల్పించడమే గాక వారి సంక్షేమానికి గతంలో చేపట్టిన పథకాలన్నీ పునరుద్ధరిస్తామన్నారు. తర్వాత 31వవార్డులోని అంజుమన్ ఎ హిమయతుల్ ఇస్లామ్ (అంజుమన్ కమిటీ) కార్యాలయాన్ని సందర్శించి, ఆ సంస్థ ప్రతినిధులను కలిశారు. వారు మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఆన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, షాదీఖానాలు, ఖబరిస్థాన్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... రాష్ట్రంలో వైసీపీ నేతలు యథేచ్ఛగా వక్ఫ్ బోర్డు,మసీదులకు చెందిన వేలకోట్ల ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారని, నర్సరావుపేట మసీదు ఆస్తుల కబ్జాను అడ్డుకున్న ఇబ్రహీంను దారుణంగా నరికిచంపారని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక గతంలో ముస్లింల సంక్షేమానికి టీడీపీ అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారని చెప్పారు. ముస్లింలకు చెందాల్సిన రూ.5500కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని చెప్పారు.ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వక్ఫ్ ఆస్తుల రక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మంగళగిరి 5వవార్డుకు చెందిన వస్త్రవ్యాపారి కోలా వీరాంజనేయులును ఆయన నివాసంలో కలిశారు. కృష్ణబలిజ సామాజికవర్గీయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ఈ సందర్భంగా యువనేత దృష్టికి తెచ్చారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పుట్టినిల్లు లాంటిది, అన్ని బీసీవర్గాలకు రాబోయే ప్రభుత్వంలో న్యాయం చేస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేస్తామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

















చైతన్యరథం

# మైనార్టీలకు రక్షణ, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- దేశమంతా మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేసి చూపిస్తా
- 2నెలల్లో అమరావతి పనులు ప్రారంభిస్తాం
- మరోమారు ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దు
- మంగళగిరి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్ భరోసా



మంగళగిరి(చైతన్యరథం): మైనార్టీలను మోసం చేసింది జగన్ ప్రభుత్వమేనని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ముస్లింలపై దాడులు, మైనార్టీ సంక్షేమ కార్యక్రమాల రద్దు, వక్ఫ్ ఆస్తుల కబ్జాలు వైకాపా హయాంలో జరిగాయని లోకేష్ అన్నారు. మంగళగిరి రూరల్ మండలం బేతపూడి, నవులూరు, తాడేపల్లి డోలాస్‌నగర్‌లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత లోకేష్ పాల్గొన్నారు. మైనార్టీలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమేనని లోకేష్ అన్నారు. రంజాన్ తోఫా, ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనం, మసీదుల మరమత్తుల కోసం నిధులు, పెళ్లి కానుక, విదేశీ విద్య, షాదీఖానాల నిర్మాణం లాంటి అనేక కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. జగన్ హయాంలో వైసీపీ నాయకుల వేధింపులు తట్టుకోలేక ముస్లిం సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారని అబ్దుల్ సలామ్,మిస్బా ఘటనలు లోకేష్ గుర్తు చేశారు. టీడీపీ గెలిచిన వెంటనే జగన్ ఆపేసిన మైనార్టీ సంక్షేమ కార్యక్రమాలన్నీ తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ చెప్పారు.

## మరోమారు ఆర్కే మాటలు నమ్మి మోసపోవద్దు

ఇక్కడ రెండుసార్లు ఆళ్ల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు. మీ జీవితంలో ఏమైనా మార్పు వచ్చిందా? 2నెలల క్రితం ఆర్కే వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తూ జగన్ మంగళగిరి నియోజకవర్గానికి ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదు, అందుకే పార్టీ మారుతున్నాని చెప్పారు. కొండ, కాలువ పోరంబోకు, రైల్వే, అటవీ, దేవాదాయ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి పట్టాలిస్తానన్నారు. చేనేతలను ఆదుకుంటానని, మంగళగిరికి ప్రతి ఏడాది రూ. 2వేల కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ హామీలన్నీ ఏమయ్యాయి? ప్రత్యేక నిధులు, ఇళ్ల పట్టాలు ఏమయ్యాయి? ప్యాకేజి కుదిరాక ఆర్కే మళ్లీ వైసీపీలో చేరి జగనంతటోడు లేడంటున్నాడు. అందుకే ఆయనకు కరకట్ట కమలహాసన్ అని పేరుపెట్టా. అమరావతే రాజధానిగా ఉంటుందని చెప్పి, ఎన్నికల్లో గెలిచాక మూడు రాజధానులకు మొదట ఓటేసింది ఆర్కేనే. ఆయన మాటలు నమ్మి మంగళగిరి ప్రజలు మరోసారి మోసపోవద్దని లోకేష్ హితవు పలికారు.

## 2నెలల్లో అమరావతి పనులు ప్రారంభిస్తాం

2014లో అమరావతి రాజధాని బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టే సమయంలో చిన్న రాష్ట్రం, ప్రాంతాల మధ్య విద్వేషాలు పెంచడం ఇష్టంలేదని, రాజధానికి కనీసం 30వేల ఎకరాలు కావాలని, అమరావతికి సంపూర్ణ మద్దతు పలుకుతున్నాని జగన్ చెప్పారు. గత ఎన్నికల్లో విజయం సాధించాక మాటతప్పి మడమతిప్పి 3రాజధానుల నాటకానికి తెరలేపారు.

అమరావతి పూర్తై ఉంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చేవి. అయిదేళ్లలో ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం అమరావతి రైతులు 33వేల ఎకరాలు త్యాగం చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక రాజధాని రైతులను అనేక విధాలుగా ఇబ్బంది పెట్టారు. పెయిడ్ ఆర్టిస్టులని అన్నారు, మహిళలను వేధించారు. శాసనమండలిలో కూడా ఆనాడు మా గొంతు నొక్కారు. రెండునెలల్లో అమరావతిలో ఆగిపోయిన పనులు ప్రారంభిస్తాం. ఆగిపోయిన రాజధాని నిర్మాణపనులను పూర్తిచేసి తీరుతాం. ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన రైతులకు న్యాయంచేస్తామని లోకేష్ అన్నారు.

## కళ్యాణమండపం, షాదీఖానా నిర్మిస్తాం

బేతపూడి ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తెస్తూ... వర్షాకాలంలో గ్రామంలోని శివాలయం గర్భగుడిలోకి వర్షపునీరు వస్తోందన్నారు. హిందూ, క్రిష్టియన్ శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి. చెరువుకట్టపై నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. వేణుగోపాల స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కల్యాణ మండపాన్ని నిర్మించాలని కోరారు. నవులూరు ప్రజలు సమస్యలను చెబుతూ... డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్ల సమస్యను పరిష్కరించాలి. మైనారిటీలకు షాదీఖానా నిర్మించాలి. టిడ్కో ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు ప్రహరీగోడ ఏర్పాటుచేయాలని కోరారు. మైనార్టీల కోసం షాదీఖానా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చాక బేతపూడిలో కళ్యాణమండపం, నవులూరులో షాదీఖానా నిర్మిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతాయి. మంగళగిరిలో లోకేష్ లక్ష మెజార్టీతో ఘన విజయం సాధిస్తారన్నారు.

## దేశమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా

2019లో 21 రోజుల ముందు మంగళగిరి నియోజకవర్గానికి వచ్చాను. అప్పుడు మీ సమస్యలు నాకు తెలియవు. నా గురించి మీకు తెలియదు. అయినా బేతపూడిలో నాకు మెజార్టీ ఇచ్చారు. మంగళగిరిలో నేను ఓడిపోయినప్పటికీ ఇక్కడి ప్రజల కోసం 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తే దేశం మొత్తం మంగళగిరివైపు చూసేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తాం. కాలువ, కొండ పోరంబోకు, దేవాదాయ, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేసి పట్టాలిస్తాం. కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. మంగళగిరి నియోజకవర్గంలో 20వేల ఇళ్లు కట్టించి ఇస్తాం. జగన్ రెడ్డి కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్. పది రూపాయలు అకౌంట్ లో వేసి, రెడ్ బటన్ తో వంద లాగేసుకుంటున్నారు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు, ఆర్టీసీ ఛార్జీలు మూడు సార్లు పెంచారు. చెత్త పన్ను, ఇంటి పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు. పెళ్లి కానుక, అన్న క్యాంటీన్, చంద్రన్నబీమా, విదేశీ విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి వంద పథకాలను కట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెంచిన కరెంట్ ఛార్జీలు, పన్నుల భారం తగ్గిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.











# బ్రెజిల్-వైసీపీ-వైజాగ్ డ్రగ్స్ రూట్

- డ్రగ్స్‌తో కూడిన రొయ్యల మేతను దిగుమతి చేసింది వైసీపీ నేత సోదరుడు
- వైసీపీ పెద్దల జోక్యంతో సీబీఐ సోదాను అడ్డుకున్న రాష్ట్ర పోలీసులు
- బ్రెజిల్ మూలాలను వెల్లడించిన విజయసాయిరెడ్డి శుభాకాంక్షల సందేశం
- విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.50 వేల కోట్లుగా అంచనా
- రాష్ట్రంలో మత్తు సామ్రాజ్య విస్తరణకు బాధ్యత జగన్‌రెడ్డిదే
- యువతను డ్రగ్స్‌కు బానిసలు చేయటంపై తెదేపా నేత పట్టాభి ఆగ్రహం



అమరావతి (చైతన్యరథం): విశాఖపట్నం పోర్టులో గురువారంనాడు భారీస్థాయిలో మాదకద్రవ్యాలతో (డ్రగ్స్) కూడిన కంటైనర్ పట్టివేత రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. రాష్ట్రంలో గత ఐదేళ్లుగా గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడి లభ్యత, వినియోగం,రవాణా వార్తలతో కలత చెందుతున్న ప్రజానీకం మరోసారి ఉలిక్కిపడింది. జగన్‌రెడ్డి పాలనలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించక నైరాశ్యంతో విచ్చలవిడిగా లభిస్తున్న మత్తు పదార్థాల వినియోగానికి బానిసలై యువత నిర్వీర్యం అవడం పట్ల తీవ్ర ఆందోళన నెలకొన్న నేపథ్యంలో విశాఖ సంఘటన రాష్ట్ర ప్రజానీకాన్ని తీవ్రంగా కలిచివేసింది.

## వెల్లడైన డ్రగ్స్ సామ్రాజ్య మూలాలు

విశాఖపట్నం పోర్టుకు ఈనెల 16న 25వేల కిలోల డ్రైడ్ ఈస్టుతో కూడిన ఒక భారీ కంటైనర్ బ్రెజిల్ దేశం నుంచి వచ్చింది. అందులో మాదక ద్రవ్యాలు ఉన్నట్లు ఇంటర్ పోల్ హెచ్చరికతో సీబీఐ, కస్టమ్స్ అధికారులు బుధవారం నాడు రంగంలోకి దిగి పరిశీలన చేపట్టారు. రొయ్యలు, చేపల మేతలో వాడే డ్రైడ్ ఈస్ట్‌తో పాటు మాదకద్రవ్యాలు బ్రెజిల్ నుంచి వచ్చాయని సీబీఐ నిర్ధారించి తీగ లాగడంతో డొంకంతా కదిలింది.

ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించిన పలు విషయాలను తెలుగుదేశంపార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శుక్రవారంనాడు పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో వివరించి ఈ డ్రగ్స్ మాఫియా మూలాలు అధికార వైసీపీ నాయకులతో ముడిపడి ఉన్నట్లు వెల్లడించారు.

డ్రైడ్ ఈస్ట్‌ను బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకున్న సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వైసీపీ నేత కూనం పూర్ణచంద్రరావు సోదరుడు వీరభద్రరావుకి చెందిన కంపెనీ అని పట్టాభి వెల్లడించారు. పూర్ణచంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన నాయకుడని, అతనికి, వీరభద్రరావుకి వైసీపీ సీనియర్ నేత విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయని పట్టాభి స్పష్టం చేశారు.

పూర్ణచంద్రరావుకి వైసీపీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధ్యక్ష పదవిని కూడా కట్టబెట్టిందని.. ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నేతల ఫొటోలతో తన గ్రామంలో ఫ్లెక్సీలు వేసి పూర్ణచంద్రరావు హడావిడి చేస్తుంటారని.. వైసీపీ కార్యక్రమాలన్నింటికీ ఆయనే అండగా ఉంటారని పట్టాభి తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీలో ఉన్నకూనం కుటుంబం వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా ఉన్నారన్న వాస్తవాన్ని వైసీపీ కాదనగలదా అని పట్టాభి ప్రశ్నించారు.

## వైసీపీ మూలాలకు ఇతర ఆధారాలు

బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్ కంటైనర్‌కు వైసీపీ నేతలతో లింకులు ఉండటంవల్లనే సీబీఐ, కస్టమ్స్ అధికారులు కంటైనర్‌ను పరిశీలించకుండా రాష్ట్ర పోలీసులు అడ్డుకున్నారని.. ఈ విషయాన్ని సీబీఐ తన నివేదికలో కూడా పేర్కొందని పట్టాభి వెల్లడించారు. డ్రగ్స్ దిగుమతితో వైసీపీ నేతలకు సంబంధం లేకపోతే పోలీసులు అలా ఎందుకు అడ్డుకోవాల్సి వచ్చిందని ఆయన నిలదీశారు. రెండేళ్ల క్రితం బ్రెజిల్ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నికైన లులా డిసిల్వాకు వైసీపీ అగ్రనేత విజయసాయిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారని పట్టాభి వెల్లడించారు. అలా చేయటానికి వారిద్దరి మధ్య ఏదైనా వ్యక్తిగత మైత్రి ఉందా.. ఒక ప్రాంతీయపార్టీ నాయకుడు ఒక దక్షిణ అమెరికా దేశాధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపే సాంప్రదాయం ఉందాఅని అయన నిలదీశారు. ఒకవేళ వారిద్దరి మధ్య వ్యక్తిగత స్నేహం ఉంటే విజయసాయి రెడ్డి ఆనాడే ఎందుకు స్పష్టం చేయలేదని ప్రశ్నించారు.

## ఆనాడే నిలదీసిన లోకేష్

విజయసాయిరెడ్డి గతంలో తన సెల్‌ఫోన్ పోయిందని వెల్లడించినప్పుడే తెదేపా జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బ్రెజిల్-వైసీపీ-డ్రగ్స్ వ్యవహారానికి సంబంధించి అనుమానం వ్యక్తంచేశారని పట్టాభి గుర్తు చేశారు. మీరు పోగొట్టుకున్న ఫోన్‌లో ఏ వివరాలున్నాయి.. బ్రెజిల్ దేశంతో లావాదేవీలు, ఇతర వ్యవహారాల గురించి వివరాలు ఏమైనా ఉన్నాయా అని లోకేష్ ప్రశ్నించారని..ఆఅనుమానం నేడు నిజమైందని పట్టాభి అన్నారు.

## నాడు పెట్టుబడుల రాష్ట్రం - నేడు మాదకద్రవ్యాల సామ్రాజ్యం

చంద్రబాబు హయాంలో పెట్టుబడులను రాబట్టడంలో నెంబర్‌వన్‌గా ఉన్న రాష్ట్రం జగన్‌పాలనలో మాదక ద్రవ్యాల సామ్రాజ్యంగా మారిందని పట్టాభి ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో సీఎం ఇంటికి సమీపంలో ఉన్న విజయవాడలోని ఆషి ట్రేడింగ్ పేరుతో వచ్చిన రూ.9 వేల కోట్ల విలువైన హెరాయిన్ గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో పట్టుబడటాన్ని పట్టాభి గుర్తు చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాలో రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడుదల చేసిన డీఆర్ఐ నివేదిక వెల్లడించటాన్ని ఆయన ఉటంకించారు. మరోవైపు గంజాయి అక్రమ రవాణాలో సైతం రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉంది.

హెరాయిన్, కొకైన్ వంటి మాదకద్రవ్యాల విచ్చలవిడి లభ్యత, సరఫరాలతో జగన్ పాలనలో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని..కొలంబియా దేశానికిచెందిన డ్రగ్ మాఫియా కింగ్ పాబ్లో ఎస్కోబార్ నుంచి స్ఫూర్తిపొంది ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి 'ఆంధ్ర ఎస్కోబార్'గా అవతరించాడని పట్టాభి ఆరోపించారు. విశాఖలో పట్టుబడిన డ్రగ్స్ విలువ దాదాపు రూ.50 వేల కోట్ల వరకు ఉండవచ్చని నిపుణుల అంచనా.

## స్వీయ పర్యవేక్షణ కోసమేనా జగన్ విశాఖకు?

సముద్రం ద్వారా ఏయే ఓడల్లో ఏమి సరుకులు వస్తున్నాయి.. ఏయే దేశాల నుంచి ఎటువంటి మాదక ద్రవ్యాలు వస్తున్నాయి అన్న విషయాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించేందుకే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విశాఖకు మకాం మారుస్తాననటానికి కారణమని పట్టాభి ఎద్దేవా చేశారు. గంగవరం, కృష్ణపట్నం, కాకినాడ ఓడరేవులను ప్రైవేటు పరం చేయటంకూడా అక్రమ సరఫరా కోసమేనని అనిపిస్తోందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో డ్రగ్ మాఫియాను ప్రోత్సహించి యువత జీవితాల్ని వైసీపీ నాయకులు నాశనం చేస్తుంటే ప్రజలు క్షమించరని.. త్వరలో తగిన గుణపాఠం చెబుతారని, ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్, డ్రగ్ మాఫియాలతో పొత్తు పెట్టుకొన్న జగన్‌రెడ్డి ఎన్నికల్లోకి సింగిల్‌గా వస్తున్నాననటం హాస్యాస్పదమని కొమ్మారెడ్డి పట్టాభి వ్యాఖ్యానించారు. విశాఖ పోర్టులో డ్రగ్స్ కంటైనర్ కుంభకోణంపై సీబీఐ విచారణ జరిపి వైసీపీ పెద్దలపై చర్యలు చేపట్టాలని పట్టాభి డిమాండ్ చేశారు.







విజయసాయిరెడ్డి గారిని కలిసిన ఎదుముడి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కూనం పూర్ణచంద్రరావు గారు 🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹
-------------------------------వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ వి. విజయసాయి రెడ్డి గారిని తాడేపల్లి లోని ఆయన స్వగృహంలో శాసనసభ్యులు TJR సుధాకర్ బాబు గారి సమక్షంలో కలుసుకొని గ్రామ మరియు మండల రాజకీయాలు మరియు అభివృద్ధి గురించి చర్చించి కోరిన. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూనం పూర్ణచంద్ర రావుగారు




డ్రగ్స్ సామ్రాజ్యంతో వైసీపీ నేతల లింకుకు సాక్ష్యాధారాలు

# సజ్జలని సలహాదారు పదవి నుంచి వెంటనే తొలగించాలి

- ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ వైకాపా కార్యకర్తలా మాట్లాడుతున్నారు
- నిబంధలను ఉల్లంఘిస్తున్న వారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి డిమాండ్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర సంచిత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్) నుంచి జీతాలు తీసుకుంటూ.. ప్రభుత్వ సర్వీసులో పనిచేస్తున్న ఎవరికైనా ఎన్నికల కోడ్ వర్తిస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తెలిపారు. సలహాదారు వేషంలో సజ్జల రామకృష్ణారెడ్డి రాష్ట్ర సంచిత నిధి నుంచి జీతం తీసుకుంటూ సిగ్గు, ఎగ్గూ లేకుండా వైసీపీ కార్యకర్తలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నేతలపై రాజకీయ విమర్శలు చేస్తూ ఎన్నికల నియమావళిని సజ్జల యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ సర్వీసులో ఉంటూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్న ప్రతీ ఒక్కరిపై రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఒక ప్రకటనలో వరప్రసాద్ డిమాండ్ చేశారు. 'తాడేపల్లిలో గురువారం నాడు అధికార భాషా సంఘం చైర్మన్ విజయ్ బాబు రాసిన 'మహాదోపిడీ' పుస్తకం ఆవిష్కరణ సభలో సజ్జల పాల్గొని.. మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.6 లక్షల కోట్ల అవినీతికి



పాల్పడ్డారని అభ్యంతకర పదజాలంతో, ఆధా ర రహిత అసత్య ఆరోపణల చేసారు. సజ్జల ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ ప్రతిపక్ష పార్టీలపై రాజకీయ విమర్శలు చేయడం ఎంత వరకు సబబని మండిపడ్డారు. సజ్జల వ్యాఖ్యలు రాష్ట్రంలో రెండు రాజ కీయ వర్గాల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతలకు విఘాతంగా కలిగించేలా ఉన్నాయన్నారు. తన తండ్రి అధికారాన్ని, ఐదేళ్ల సీఎం పదవిని అడ్డు పెట్టుకుని రూ.8 లక్షల కోట్ల మహాదోపిడీకి పాల్పడిన జగన్‌రెడ్డి పేరును పుస్తకంలో ప్రచురించడం విజయ్ బాబు మర్చిపోయారేమోనని వరప్రసాద్ ఎద్దేవా చేశారు.

జగన్‌రెడ్డి చెప్పినట్లుగా ప్రతిపక్ష నాయకులపై బూతులు తిట్టలేరనే ఎస్సీ, ఎస్టీలు వర్గాలకు జగన్‌రెడ్డి సలహాదారుల పదవులు ఇవ్వలేదన్నారు. పుస్తక రచయిత విజయ్‌బాబు సైతం ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రతిపక్షాలపై వ్యతిరేకంగా అవినీతి ఛానెల్ సాక్షిలో డిబేట్లు చేయడం, ప్రతిపక్ష నాయకులే టార్గెట్‌గా పుస్తకాలు రాయడం పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రభుత్వ సొమ్మును వేతనంగా తీసుకుంటున్న సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు, విజయ్ బాబులపై క్రిమినల్ కేసు నమోదు చేయించి తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ డిమాండ్ చేశారు.

# జగన్‌రెడ్డి విశ్వసనీయతను ఎండగట్టిన తెదేపా

- జగన్‌రెడ్డి మాటతప్పుడు.. మడమ తిప్పుడుపై తెదేపా వీడియో
- సోషల్ మీడియాలో లభిస్తున్న విపరీతమైన ఆదరణ
- జగన్ శిబిరంలో కలవరం

అమరావతి, చైతన్యరథం: విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడే విలువలకు తానే మారుపేరు అంటూ తరుచుగా చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నైజాన్ని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సాక్షిగా ఎండగట్టింది. ఈ మేరకు గత ఎన్నికలకు ముందు ప్రజలకు మాటిచ్చి మడమ తిప్పిన 99 ప్రధాన హామీలతో వీడియోను రూపొందించి విడుదల చేసింది. ఈ వీడియోకు ప్రజల్లో విపరీతమైన ఆదరణ లభించి ప్రజల్లో జగన్ వ్యతిరేకత తీవ్రతను వెల్లడించింది. దీంతో జగన్ బృందం బేజారెత్తినట్లు సమాచారం.

## జగన్‌రెడ్డి మాటఇచ్చి ఏమార్చిన 99 హామీలు

1. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం... ఇది అమలు చేయకుండా ప్రజల్ని మళ్లీ ఓట్లు అడగను.
2. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తాం.
3. బడుగులకు, బలహీనవర్గాలకు కష్టజీవులందరికీ 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తాం.
4. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం.
5. ప్రతి ఏడాది జనవరి ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేస్తాం.
6. అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ వేస్తాం.
7. సీపీఎస్‌ను అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రద్దు చేస్తాం.
8. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఇంటి స్థలం ఇస్తాం.. ఇళ్లు కట్టిస్తాం.
9. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో డీఏ విడుదల చేస్తాం.
10. చౌక దుకాణాల ద్వారా వంద శాతం సన్నబియ్యం సరఫరా
11. 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందిస్తాం
12. విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తాం.
13. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తాం
14. అవుట్‌సోర్స్ ఉద్యోగుల జీతాలు సమాన పనికి సమాన వేతనంలాగా పెంచుతాం.
15. దుల్హన్ పథకం కింద ముస్లిం యువతులు పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలు ఇస్తాం.
16. అమ్మఒడి పథకం కింద ఎంతమందిఉంటే అంత మందికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం
17. టిడ్కో రుణాలు మొత్తం మాఫీ
18. ప్రతి రైతుకు వడ్డీ లేని రుణాలు
19. ప్రతి రైతుకు మే మాసంలో రూ.12,500 పెట్టుబడి సాయం
20. ప్రతి రైతుకు ఉచితంగా బోర్లు వేయిస్తాం
21. రైతుల పంటలకు గిట్టుబాటుధర కల్పించేందుకు రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు
22. ప్రతి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజీలు యూనిట్లు ఏర్పాటు
23. రైతుల నష్టాన్ని తగ్గించేందుకు రూ.4వేల కోట్ల ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటు
24. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
25. కౌలుదారీ చట్టాన్ని ప్రక్షాళన చేస్తాం.. కౌలు రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం.
26. ప్రతి మండలానికో వృద్ధాశ్రమం కట్టిస్తా
27. కియా ఫ్యాక్టరీని వెనక్కి పంపిస్తా
28. పోలవరం నిర్వాసితులకు ప్రతి ఎకరాకు రూ.19 లక్షల పరిహారం
29. విశాఖ జిల్లాలో ఉన్న సహకార రంగంలో ఉన్న అన్ని చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తాను
30. పాలిషింగ్ యూనిట్‌లకు విద్యుత్‌ను యూనిట్ రూ.3.75పైసలకే సరఫరా
31. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తా
32. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చి వైద్యం చేయించుకునేలా సౌకర్యాలు మెరుగుపరుస్తా
33. కేవలం బీసీల కోసమే 139 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం.
34. అమరావతి రాజధానిని వాషింగ్టన్ డీసీ లాంటి నగరంలా నిర్మిస్తాం
35. మూడేళ్లలో కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు
36. నాయీ బ్రాహ్మణులకు రూ.250 యూనిట్ల ఉచిత కరెంట్ అందిస్తాం.
37. నాయీ బ్రాహ్మణులకు నెలవారీ జీతం ఇస్తాం.
38. నాయీ బ్రాహ్మణులకు వృత్తిలో శిక్షణ ఇప్పిస్తాం
39. మత్స్యకారులకు డీజిల్‌పైన ఇస్తున్న సబ్సిడీని పెంచుతాం.
40. ప్రతి పేదవాడు రూ.200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు.
41. గొర్రెల కాపరులకు ఉచితంగా గొర్రెలు ఇవ్వడమే కాక బీమా కూడా కల్పిస్తాం.
42. పశువులకు 102 సర్వీసును తీసుకొస్తాం.
43. పాడి రైతుల నుండి కర్నాటక, తెలంగాణ కన్నా ఎక్కువ రేటుకు పాలను కొనుగోలు చేస్తాం.
44. నాయీ బ్రాహ్మణులు, విశ్వ బ్రాహ్మణులతోపాటు వెనకబడిన కులాల వారిని చట్టసభల్లో కూర్చొబెడతాను.
45. విశ్వ బ్రాహ్మణులకు ఒక ఎమ్మెల్సీ సీటు ఇస్తాం
46. అన్ని నియామకాల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు బీసీ, ఎస్సి, ఎస్టిలకు అందజేస్తాం.
47. మంగళసూత్రాలు తయారు చేసే హక్కు ఒక్క విశ్వ బ్రాహ్మణులకు మాత్రమే ఉండేలా నిర్ణయం
48. ఎమ్మెల్యే సీటు దొరకని బీసీ కులాలందరికీ ఎమ్మెల్సీ సీట్లు ఇస్తాం.
49. యాదవులకు చనిపోయిన ఒక్కో గొర్రెకుగానీ, మేకకు గానీ 6 వేల రూపాయల బీమా డబ్బులు ఇప్పిస్తాం.
50. సంచార జాతులకు ఇళ్లు కేటాయిస్తాం.
51. ఇంజనీరైనా, డాక్టరైనా ఏ చదువుకైనా అయ్యే ఖర్చంతా ఎన్ని లక్షలైనా సరే ఆర్థిక సహాయం చేస్తాం.
52. అన్ని భూములు రీసర్వే చేయించి టైటిల్ డాక్యుమెంట్స్ ఇప్పిస్తా
53. అందరికీ మంచి ఉద్యోగాలు ఇప్పిస్తా
54. బెంగళూర్, హైదరాబాద్, చెన్నై ఎక్కడైనా పేదవాడికి ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు
55. ఎన్నికల నాటికి డ్వాక్రా గ్రూపులకు ఉన్న రుణాలన్నింటినీ రద్దు చేస్తాం.
56. డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలు అందిస్తాం.
57. ప్రైవేట్ స్కూళ్ల, కాలేజీల ఫీజులు తగ్గిసాం.
58. ఆవులు, గేదేలను సబ్సిడీ ధరలకు అందిస్తాం.
59. పాడిరైతులకు లీటర్‌కు రూ.4రూపాయల సబ్సిడీ ఇస్తాం.
60. పెద్ద పెద్ద చదువులను ఉచితంగా చదివిస్తాం
61. ఆక్వా రైతులకు కరెంట్ యూనిట్ రూ.1.50 పైసలకే అందిస్తాం.
62. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం.
63. చక్కెర ఫ్యాక్టరీలన్నీ తెరిపిస్తాం.
64. ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్‌ను రద్దు చేస్తాం.
65. చేనేతలకు ఒక్కో కుటుంబానికి వడ్డీలేని రూ.లక్ష రూపాయల రుణం ఇప్పిస్తాం.
66. ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టి ఉచితంగా శిక్షణ ఇస్తాం.
67. ప్రయివేట్ టీచర్లకు కనీస వేతనం అందేలా చట్టాలు తీసుకొస్తాం.
68. కాపు కార్పొరేషన్‌కు రూ.10 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తా.
69. ప్రతి ఏటా బీసీల అభివృద్ధి కోసం రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తాం.
70. బీసీ కార్పొరేషన్లకు ఎంత అవసరముంటే అంత డబ్బు ఇస్తాం.
71. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తాం.
72. కేసీఆర్‌తో మాట్లాడి తెలంగాణాలోనూ 32 కులాలను బీసీ జాబితాలో చేర్పిస్తాం.
73. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే బీసీలకు సున్నా వడ్డీతో రూ.10వేల రుణాలు అందజేస్తాం.
74. సందారజాతులకు ఉపాధి కల్పిస్తాం, వారి పిల్లలకు ప్రత్యేక గురుకుల పాఠశాలల ఏర్పాటు
75. మత్స్యకారులకు కొత్త బోట్లకు రిజిస్ట్రేషన్ చేస్తాం. పాత బోట్లను తిరిగి గుర్తిస్తాం.
76. ప్రధాన ఆలయాల్లో బోర్డు మెంబర్లుగా నాయీబ్రాహ్మణులను, యాదవులను నియమిస్తాం.
77. రాజన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం.
78. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులందరికీ రూ.50 వేల ఆర్థిక సహాయం
79. ఎస్సి, ఎస్టి కాలనీల వాసులు కరెంట్ బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు
80. కౌలురైతులకు ఐడీ కార్డుతోపాటు వడ్డీలేని రుణాలు అందిస్తాం.
81. అంగన్వాడీలు, ఆశాలకు తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తాం.
82. ప్రతి మండలంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెడతాం
83. సంఘమిత్ర జీతాలు రూ. 10వేలకు పెంచుతాం.
84. వీవోఏ, వెలుగు యానిమేటర్లకు జీతం రూ.10 వేలకు పెంచుతాం.
85. ఇమాంలకు ఇళ్లు స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టిస్తాం.
86. ఇమాంలు, మౌజామ్‌లకు వేతనం నెలకు రూ.15వేలు ఇస్తాం.
87. పాస్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టిస్తాం.
88. ముఖ్యమంత్రి సైతం ప్రభుత్వ హాస్పటల్లో చికిత్స చేయించుకునేలా సౌకర్యాలు పెంచుతాం.
89. సహజ మరణం పొందిన వారికి కూడా బీమా కింద రూ.లక్ష అందిస్తాం.
90. ప్రతి ఐటీడీఏ పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తాం.
91. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం.
92. ప్రతి దేవాలయానికి పంచాయితీ జనాభాను బట్టి రూ.10 వేల నుండి 35 వేల వరకు ఇస్తాం.
93. ప్రతి ఇంట్లోనూ ఆత్మీయతను పెంచాలనేది నా కసి
94. ప్రతి యువకుడికి ఉద్యోగం ఇవ్వాలనేది నా కసి
95. ప్రతి పేదవాడికి మంచి చేయాలనేది నా కసి
96. వ్యవసాయం పండుగ చేయాలనేది నా కసి
97. చదువుల విప్లవం తీసుకురావాలనేది నా కసి
98. అభివృద్ధి అంధ్రప్రదేశ్ మార్చాలనేది నా కసి
99. అవినీతి లేని ఆంధ్రప్రదేశ్‌ను చూడాలనేది నా కసి

## ఆలపాటి, ఎంఎస్ రాజుకు
## చంద్రబాబు బుజ్జగింపు

- అభ్యర్థులకు సహకరించాలని కోరిన అధినేత
- పార్టీ నిర్ణయం శిరోధార్యమన్న నేతలు

అమరావతి: టికెట్ రాని ఆశావహులను చంద్రబాబు బుజ్జగించారు. టీడీపీ అధినేత చంద్రబాబును శుక్రవారం ఆయన నివాసంలో కలిసిన ఆలపాటి రాజా, ఎంఎస్ రాజు కలిశారు. పొత్తులో తెనాలి సీటు జనసేనకు వెళ్లినందుకు రాజా గుంటూరు-2 ఆశించారు. గుంటూరు-2కు అభ్యర్థిని ప్రకటించాక పెనమలూరుకు రాజా పేరు పరిశీలించారు. చివరికి అక్కడ బోడే ప్రసాద్‌కు సీటు కేటాయించారు. మరోపక్క ఎంఎస్ రాజు బాపట్ల లోక్‌సభ సీటా ఆశించారు. అది రాకపోవటంతో అధినేతను కలిశారు.

పొత్తులో భాగంగా జరిగిన సర్దుబాటును అర్థం చేసుకోవాలని చంద్రబాబు నచ్చచెప్పారు. పరిస్థితి అర్థం చేసుకుని అభ్యర్థులకు సహకరించాలని కోరారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో పోరాటం చేస్తున్నానని ఆలపాటి రాజా అనగా, మీలాంటి నిబద్ధత కలిగిన వ్యక్తిని వదులుకునేందుకు సిద్ధంగా లేనన్న చంద్రబాబు చెప్పారు. అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని కోరారు. పార్టీ నిర్ణయాలు ధిక్కరించే వ్యక్తిని కాదని ఆలపాటి రాజా చెప్పారు. తగిన ప్రత్యామ్నాయం చూస్తానని ఎంఎస్ రాజుకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. చంద్రబాబు మాటే తనకు శిరోధారం అని, ఆయనపై తనకు నమ్మకం ఉందని ఎంఎస్ రాజు అన్నారు.

## టీడీపీ మహిళా నేతపై దాడికి యత్నం

గన్నవరం: కృష్ణా జిల్లా గన్నవరంలో శుక్రవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. కడప టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి విజయవాడకు కారులో వస్తూ గన్నవరంలో వైకాపా ఫ్లెక్సీలను గమనించారు. ఫొటోలు తీసి ఫ్లెక్సీల విషయం సీ విజిల్ యాప్ ద్వారా ఈసీ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఇది గమనించిన గన్నవరం వైకాపా అభ్యర్థి వల్లభనేని వంశీ వర్గీయులు ఆమెపై దాడికి యత్నించారు. మాధవి కారు కదలనీయకుండా వాహనాలు అడ్డు పెట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి వేశారు.



## చట్టవిరుద్ధంగా
## ఎఫ్ఐఆర్‌లు, బైండోవర్లు

- నిలువరించాలని సీఈఓకు న్యాయవాదుల వినతి

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పోలీసులు చట్టవిరుద్ధంగా టీడీపీ కార్యకర్తలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, బైండోవర్ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కి న్యాయవాది పారా కిషోర్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏపీ పోలీసులు సీఆర్‌పీసీ 107 సెక్షన్ కింద తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బైండోవర్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని, ఇది చట్ట విరుద్ధమని పేర్కొంటూ సీఈఓకి వినతి పత్రం సమర్పించారు. పోలీసులకు అలాంటి అధికారం లేదని, కేవలం ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌లకు మాత్రమే ఆ అధికారం ఉంటుందని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ పలుమార్లు తీర్పులు ఇచ్చిందని తెలిపారు. ఈ అంశంపై పోలీస్ ఉన్నతాధికారులతో కింది స్థాయి పోలీసులకు తగు ఆదేశాలు జారీ చేయించాలని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై సీఈఓ ముఖేష్ కుమార్ మీనా స్పందిస్తూ ఈ విషయంపై పోలీస్ శాఖకు తగు ఆదేశాలు జారీచేస్తామన్నారని పారా కిషోర్ తెలియచేశారు.

# వైసీపీ తొత్తులైన అధికారులపై చర్యలు తీసుకోండి

## సీఈఓకు టీడీపీ నేతలు వర్ల, బొండా ఫిర్యాదు

- టీడీపీ నేతలపై కేసుల వివరాలు ఇవ్వాలని డీజీపీని కోరితే సమాధానం కరువు
- అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు
- గడువు ముగిసిన జేపీ వెంచర్స్ బిల్లులతో పామర్రులో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అధికారపార్టీకి తొత్తులుగా పనిచేస్తున్న కొంతమంది ప్రభుత్వ, పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాకు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బొండా ఉమా మహేశ్వరరావు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ సచివాలయంలో సీఈఓను కలిసి ఈ మేరకు ఫిర్యాదు అందించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనాల్సి ఉన్నందున అభ్యర్థులపై ఉన్న కేసు వివరాలు ఇవ్వాలంటూ రాష్ట్ర డీజీపీకి లేఖ రాస్తే, ఎస్పీని కోరాల్సిందిగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని, జిల్లా ఎస్పీలకు లేఖలు రాసినా కేసుల వివరాలువారు తెలియపరచడం లేదని ఫిర్యాదులో వివరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నేతలు పాల్గొన్నారు.

### ఖనిజ సంపద దోపిడీ: వర్ల రామయ్య

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అవినీతి, అధికార దుర్వినియోగం, దోపిడీలు తగ్గాల్సింది పోయి అందుకు భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని వర్ల రామయ్య అన్నారు. ఎన్నికల కోడ్ అయితే మాకేంటి, మమ్మల్ని ఎవరూ ఆపలేరనే రీతిలో జగన్ రెడ్డి ప్రభుత్వం నడుస్తోందన్నారు. ఖనిజ సంపదను యథేచ్ఛగా దోచుకుంటూ ఎన్నికల్లో ఆ డబ్బును వాడుకోవాలని చూస్తోందని దుయ్యబట్టారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గం, లంకపల్లిలో యథేచ్ఛగా జరుగుతున్న ఇసుక తవ్వకాలే ఇందుకు నిదర్శనం. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కనుసన్నల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది. ఇదేమిటని స్థానిక నాయకులు అడ్డుకుంటే ఎమ్మెల్యే పేరు చెప్పి, ఎప్పుడో గడువు ముగిసిన జెపి వెంచర్స్ బిల్లులు చూపించారు. అక్రమ రవాణా జరుగుతోందని స్థానిక ఎస్సైకి ఫోన్ చేసి చెప్తే అది మా డ్యూటీ కాదు మైనింగ్ అధికారులకు చెప్పాలన్నారు. మైనింగ్ ఏడీ ప్రతాప్ రెడ్డికి చెప్తే ఎన్నికల అధికారికి చెప్పుకోండి, నాకు సంబంధం లేదని నిర్లక్ష్య సమాధానం చెప్పారు. తాహసీల్దార్‌కు చెప్తే ఇద్దరు వీఆర్‌ఓలను పంపించారు. ఇసుక అక్రమ రవాణా దారులు ఇసుక ట్రక్కులతో వీఆర్‌ఓలను గుద్దించబోతే వారిద్దరు పారిపోయారు. రిటర్నింగ్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్‌కు చెప్తే అది మా డ్యూటీ కాదు అని తప్పించుకున్నారు. ఏమిటీ అన్యాయమని జిల్లా కలెక్టర్‌కు చెప్తే, 5 నిమిషాలు ఇవ్వండి ఆపుతానని చెప్పి ఒక కానిస్టేబుల్‌ను అక్కడికి పంపించాడు.అంత పెద్ద ఇసుక మాఫియాను ఒక కానిస్టేబుల్ ఆపగలడా? అక్రమ ఇసుక రవాణాను వీడియో తీసి సీఈఓ ముకేష్‌కుమార్ మీనాకు చూపించి ఫిర్యాదు చేశాం. జిల్లా కలెక్టర్, ఎస్పీల వద్ద నుంచి రిపోర్ట్ తీసుకొని తగుచర్యలు తీసుకుంటామని సీఈఓ హామీ ఇచ్చారు. ఎన్నికల కోడ్ పేరుతో తప్పించుకుం టున్న మైనింగ్ ఏడీ, స్థానిక ఎస్సై ఇద్దరినీ వెంటనే సస్పెండ్ చేయాలని అని కలెక్టర్, ఎస్పీకి విజ్ఞప్తి చేస్తు న్నాం. వైసీపీ చేస్తున్న అక్రమాలను గుర్తించి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని వర్ల రామయ్య ప్రజలను కోరారు.

### ఎన్నికల ప్రక్రియ అపహాస్యం: బొండా

కొంతమంది ఐపీఎస్ అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని బొండా ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. డబ్బు, మద్యం సరఫరా చేస్తున్న విశ్వంత్ రెడ్డి, తప్పుడు కేసులతో తెలుగుదేశం, జనసేన నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న కొల్లి రఘురామిరెడ్డి, జగన్‌రెడ్డి ఆదేశాలనుసారం ప్రతిపక్షాల ఫోన్‌లు ట్యాపింగ్ చేస్తున్న ముగ్గురు అడిషనల్ ఎస్పీ క్యాడర్ అధికారులపై ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేశాం. వీళ్ళందరిపై ఉన్నత స్థాయి విచారణ చేసి నిజా నిజాలు బయట పెట్టాలి. అప్పటివరకు వారిని విధుల నుంచి తప్పించాలని సీఈఓని కోరినట్లు బొండా ఉమా తెలియజేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ..." తెలుగుదేశం నాయకుల మీద రాష్ట్రంలో ఎక్కడెక్కడో కేసులు పెట్టారు. ఆ వివరాలన్నీ డీజీపీ వద్ద ఉంటాయి. ఎన్నికల అఫిడవిట్‌లో అభ్యర్థులు వాళ్ల మీద ఉన్న కేసు వివరాలు జత చేయాలి కాబట్టి..మామీద ఉన్న కేసుల వివరాలు ఇవ్వాలని డీజీపీకి మేము లేఖ రాశాము. జిల్లా ఎస్పీని కోరండి అని డీజీపీ నిర్లక్ష్య సమాధానం చేప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్నిజిల్లాల ఎస్పీలకు మేము లేఖలు పంపించాం. కానీ ఇప్పటివరకు ఏ జిల్లా ఎస్పీ కూడా స్పందించలేదు. దానిపై లిఖితపూర్వకంగా ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదుచేశాం. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేసేందుకు జగన్మోహన్‌రెడి ప్రయత్నిస్తున్నారు.ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వ్యవహ రిస్తున్నారు. ప్రభుత్వం నుంచి జీతంతీసుకుంటూ,క్యాబినెట్ హోదాలో ఉన్న ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి.. పార్టీ ప్రతినిధిలాగా మాట్లాడుతున్నారు. వీటన్నిటీ మీద ఫిర్యాదు చేశాం. వీటన్నిటిపై కచ్చితంగా తగు చర్యలు తీసుకుంటామని ఎన్నికల ప్రధాన అధికారి హామీ ఇచ్చారని బొండా ఉమా తెలియ జేశారు.

---

# సొంత జిల్లాలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలి



- టీడీపీ నేతలపై కేసుల వివరాలు ఇచ్చేలా డీజీపీని ఆదేశించాలి
- సీఈఓకు వర్ల రామయ్య లేఖలు

అమరావతి (చైతన్యరథం): సొంత జిల్లాలో పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయాలని, టీడీపీ అభ్యర్థులపై నమోదు చేసిన కేసుల వివరాలు ఇచ్చేలా డీజీపీని ఆదేశించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ)కి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఈఓకు వర్ల వేరువేరుగా లేఖలు రాశారు.

అన్నమయ్య జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ ఎంసీ మద్దిలేటిని కడప, అన్నమయ్య జిల్లాల నుంచి బదిలీ చేయాలని లేఖలో కోరారు. ఉమ్మడి కడప జిల్లాకు చెందిన మద్దిలేటి 25 సంవత్సరాలుగా కడప, అన్నమయ్య జిల్లాల్లో పనిచేస్తున్నారు. సొంత జిల్లా వాసి అవడంతో డ్వామా అధికారులైన ఏపీఓ, టీఏ, ఎఫ్ఏలను, ఉపాధి హామీ లబ్దిదారులను ప్రభావితం చేస్తూ.. వైకాపాకు ప్రచారం చేయిస్తున్నారు.

నెల్లూరు జిల్లా పంచాయతీ రాజ్ అధికారి, డ్వామా ఏపీడీయైన ధనలక్ష్మీ అధికార పార్టీ అండతో తన సొంత జిల్లా కడపకు డీపీఓగా పోస్టింగ్ వేయించుకున్నారు. ఈమె అధికారపార్టీకి తొత్తుగా వ్యవహరించి ఓటర్లను ప్రభావితం చేయడానికే తన సొంత జిల్లాకు బదిలీ చేయించుకున్నారు. కావున సొంత జిల్లాల్లో పనిచేస్తున్న మద్దిలేటిని, ధనలక్ష్మిలను వేరే జిల్లాలకు బదిలీ చేయాలని వర్ల కోరారు.

### కేసుల వివరాలు తెలపాలి

తెలుగుదేశం నేతలపై రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను ఇచ్చేలా రాష్ట్ర డీజీపీని ఆదేశించాలని కోరుతూ సీఈఓకు వర్ల మరో లేఖ రాశారు. అధికారపార్టీకి తొత్తులైన కొంతమంది పోలీసు అధికారులు తెదేపా నేతలపై అక్రమ కేసులు బనాయించారు. తెదేపా నేతలపై ఎక్కడ ఏఏ స్టేషన్లలో కేసులు పెట్టారో కూడా మా నాయకులకు సమాచారం లేదు. రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తెదేపా నేతలపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని డీజీపీని కోరగా, ఎస్పీలను అడగాలని చెప్పారు.

డీజీపీ ఆదేశాల మేరకు కేసుల వివరాలు ఇవ్వాలని అన్ని జిల్లాల ఎస్పీలను సైతం కోరాం. అయినప్పటికీ నేటికి జిల్లాల ఎస్పీల నుంచి సమాచారం రాలేదు. ఈ నేపథ్యంలో తెదేపా నేతలపై పెట్టిన క్రిమినల్ కేసుల వివరాలు తెలియజేయాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేయాలని సీఈఓను వర్ల కోరారు.

---

# విశాఖ డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం

- ఏపీని డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చేసిన జగన్‌రెడ్డి
- ఇన్నాళ్లు కల్తీ మద్యంతో పేదల ప్రాణాలతో చెలగాటం
- ఇప్పుడు డ్రగ్స్‌తో యువత జీవితాలు ఛిద్రం
- ధ్వజమెత్తిన మాజీమంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



పలమనేరు(చైతన్యరథం):తెలుగుదేశం హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉండేదని అలాంటి రాష్ట్రాన్ని డ్రగ్స్ రవాణాలో వైకాపా ప్రభుత్వం నెంబర్ వన్ స్థానానికి చేర్చిందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడతూ విశాఖను క్యాపిటల్ సిటీగా మారుస్తానన్న జగన్ డ్రగ్ క్యాపిటల్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. విశాఖలో తాజాగా బయటపడిన డ్రగ్స్ కుంభకోణంలో ప్రమేయం ఉన్న కూనం వీరభద్రరావు సోదరుడు కూనం పూర్ణ చంద్రరావు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడుకు చెందిన వైసీపీ సీనియర్ నేత. ఇతనికి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారికి చెందిన కంపెనీ పేరిట వచ్చిన కంటెనయిర్‌లో ఏకంగా 50వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ చెబుతోందన్నారు. బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్‌రెడ్డి తన అధికారులను విశాఖ పోర్టుకు పంపారా అని ప్రశ్నించారు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ప్రాణాలు తీశారని ఇప్పుడు, గంజాయి, డ్రగ్స్‌తో యువతను సర్వ నాశనం చేస్తున్నారని అమర్నాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి దోపిడీని ప్రశ్నించకుండా ఉండడం కోసం యువతను మత్తులో ముంచి రాష్ట్రాన్ని లూటీ చేసేందుకు జగన్ ప్రయత్నిస్తున్నాడన్నారు. విశాఖ డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉందని, అందుకే వైసీపీ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారన్నారు. విశాఖ కేంద్రంగా డ్రగ్స్ మాఫియాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారని, విశాఖకు మకాం మారుస్తున్నానని జగన్ రెడ్డి చెప్పడం డ్రగ్స్, భూకబ్జాల కోసమేనని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయన్నారు. ఏదేమైనా అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను వైకాపా ప్రభుత్వం వచ్చాక డ్రగ్స్ ఆంధ్రగా మార్చేసిందని అమర్నాథరెడ్డి విమర్శించారు.

# మూడవ జాబితా లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థులు



కింజరాపు రామ్మోహన్ నాయుడు
శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి



మతుకుమిల్లి శ్రీ భరత్
విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి



గంటి హరీష్
అమలాపురం ఎంపీ అభ్యర్థి



పుట్టా మహేష్ యాదవ్
ఏలూరు ఎంపీ అభ్యర్థి



కేశినేని శివనాథ్ (చిన్ని)
విజయవాడ ఎంపీ అభ్యర్థి



పెమ్మసాని చంద్రశేఖర్
గుంటూరు ఎంపీ అభ్యర్థి



లావు శ్రీకృష్ణ దేవరాయులు
నరసరావుపేట ఎంపీ అభ్యర్థి



టి. కృష్ణ ప్రసాద్
బాపట్ల ఎంపీ



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
నెల్లూరు ఎంపీ అభ్యర్థి



దగ్గుమళ్ల ప్రసాదరావు
చిత్తూరు ఎంపీ అభ్యర్థి



బి.కె పార్థసారథి
హిందూపురం ఎంపీ అభ్యర్థి



బైరెడ్డి శబరి
నంద్యాల ఎంపీ అభ్యర్థి



బస్తిపాటి నాగరాజు
కర్నూలు ఎంపీ అభ్యర్థి



బోడే ప్రసాద్
పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి



వసంత కృష్ణ ప్రసాద్
మైలవరం ఎమ్మెల్యే అభ్యర్థి



గౌతు శిరీష
పలాస ఎమ్మెల్యే అభ్యర్థి



కోళ్ళ లలిత కుమారి
శృంగవరపుకోట ఎమ్మెల్యే అభ్యర్థి



సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి



చదలవాడ అరవిందబాబు
నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి



వనమాడి కొండబాబు
కాకినాడ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి



మామిడి గోవిందరావు
పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి



మద్దులూరి మాలకొండయ్య
చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి



గొండు శంకర్
శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి



అయితాబత్తుల ఆనందరావు
అమలాపురం (ఎస్సీ) ఎమ్మెల్యే అభ్యర్థి

## టూకీగా..

### సంధ్యా కంపెనీలో సీబీఐ సోదాలు

కాకినాడ: కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం మూలపేటలో ఉన్న సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్ పరిశ్రమలో సీబీఐ సోదాలు చేసింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి ఏడుగురు సీబీఐ అధికారుల బృందం పరిశ్రమలోని వివిధ భాగాల్లో తనిఖీలు నిర్వహించారు. పరిశ్రమలో పనిచేస్తున్న సిబ్బంది, కూలీల నుంచి వివరాలు సేకరించారు. ల్యాబ్‌ను పరిశీలించి ఫోరెనిక్స్ బృందాన్ని పిలిపించారు. వైజాగ్ నుంచి వచ్చిన ఫోరెన్సిక్ బృందం... ల్యాబ్‌లో ఉన్న వివిధ శాంపిల్స్ సేకరించి విశాఖకు తీసుకెళ్లారు. బ్రెజిల్ నుంచి 25వేల కేజీల మాదకద్రవ్యాల కంటెయినర్ సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బుక్ అయి విశాఖ చేరుకున్న విషయం తెలిసిందే. ఇంటర్‌పోల్ అప్రమత్తం చేయడంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌కు సంబంధించి పలు చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### 3వ స్థానంలో ట్రెండయిన జగన్ ఫర్ డ్రగ్స్

అమరావతి: విశాఖలో దొరికిన 25 వేల కిలోల డ్రగ్స్ మాఫియా వెనుక వైసీపీ హస్తం ఉందంటూ ఎక్స్ (ట్విట్టర్)లో వేల సంఖ్యలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. 'జగన్ ఫర్ డ్రగ్స్' హ్యాష్‌టాగ్ దేశవ్యాప్తంగా 3వ స్థానంలో ట్రెండయింది. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో పట్టుబడ్డ వేల కోట్ల విలువైన గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన వార్తా కథనాలను ఉటంకిస్తూ విశాఖలో దొరికిన డ్రగ్స్ వెనుక కూడా వైసీపీ పెద్దల హస్తమే ఉందంటూ నెటిజన్లు అభిప్రాయపడ్డారు.

### నష్టాల్లో ప్రారంభమై.. లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. ఆ తర్వాత చివరి వరకు లాభాల్లోనే కొనసాగాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 191 పాయింట్లు లాభపడి 72,832కి పెరిగింది. నిఫ్టీ 85 పాయింట్లు పుంజుకుని 22,097 వద్ద స్థిరపడింది. టెక్, ఐటీ సూచీలు మినహా అన్ని సూచీలు లాభాలను మూటకట్టుకున్నాయి. మరోవైపు డాలరుతో రూపాయి మారకం విలువ మరో 34 పైసలు క్షీణించింది. ప్రస్తుతం మన రూపాయి విలువ రూ. 83.47గా ఉంది.

### కేజ్రీవాల్ అరెస్టుపై అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు

ముంబై: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అయిన విషయం తెలిసిందే. అయితే, కేజ్రీవాల్ అరెస్టుపై సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో తనతో కలిసి పనిచేసి మద్యానికి వ్యతిరేకంగా మాట్లాడిన కేజ్రీవాల్.. లిక్కర్ పాలసీలు రూపొందించాడని దుయ్యబట్టారు. తన కర్మఫలంగానే ఆయన అరెస్టయ్యాడని హజారే వ్యాఖ్యానించారు. అధికారం ముందు ఏదీ పని చేయదన్నారు. అరెస్టు జరిగిందని, చట్ట ప్రకారం ఏది జరగాలో అది జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

కాగా, 2011లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్నా హజారే చేపట్టిన పోరాటంలో మాజీ ఐఆర్ఎస్ అధికారి కేజ్రీవాల్ కూడా పాల్గొన్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆయన వెన్నంటి నిలిచిన కేజ్రీవాల్.. 2012లో రాజకీయాల్లోకి వచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ పేరుతో సొంతంగా రాజకీయ పార్టీ పెట్టారు. ఢిల్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అయ్యారు

# ఎన్ని తాయిలాలిచ్చినా జగన్‌రెడ్డిని మహిళలు నమ్మరు

- ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలకు వైసీపీ ప్రలోభాలు
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వాలంటీర్లతో ఎన్నికల ప్రచారం
- మహిళలే జగన్‌రెడ్డిని గద్దె దించుతారు
- టీడీపీ నాయకురాలు ఆచంట సునీత ధ్వజం



అమరావతి (చైతన్యరథం): ఓటమి ఖాయమని అర్థమయ్యే సరికి జగన్‌రెడ్డి ప్రభుత్వం, ఓటర్లను ప్రలోభాలు గురిచేస్తోందని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. మహిళలకు తాయిలాలు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు వైకాపా అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారని సునీత మండిపడ్డారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆచంట సునీత మాట్లాడుతూ ఎన్ని తాయిలాలిచ్చినా జగన్‌రెడ్డికి మహిళలు ఓటెయ్యబోరన్నారు. వైసీపీ సర్కార్ ఎన్నికల కోడ్‌ను ఉల్లఘించడంతో పాటు ఎన్నికల కమిషన్ చెప్పినా బేఖాతరు చేస్తూ వాలంటీర్లతో ఎన్నికల ప్రచారం చేయిస్తోంది. డ్వాక్రా సంఘాలను నడిపించే ఆర్పీలను కూడా ప్రలోభ పెట్టేందుకు వైసీపీ సర్కార్ యత్నించడం దిగజారుడుతనానికి నిదర్శనం. ఐదు సంవత్సరాల పాలన చూసి ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి 'అన్ ఫిట్' అని ప్రజలు అర్థం చేసుకున్నారు. ఇక ఏం చేసినా గెలవబోమని జగన్‌రెడ్డికి అర్థమయ్యింది. అందుకే తన అభ్యర్థుల చేత డ్వాక్రా మహిళలకు చీరలు, కుక్కర్లు, కాళ్ళ పట్టీలు ఇస్తామంటూ రకరకాల ప్రలోభాలకు గురి చేస్తూ... మరోమారు ఓటు వేయాలని బతిమిలాడుకుంటున్నారు. ఆసరా అంటూ చెప్పి జనవరి 20న జగన్ బటన్ నొక్కితే ఇప్పటికీ ఆ డబ్బులు డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ అవ్వలేదు. ప్రజా ధనంతో కార్యక్రమాలు నిర్వహించి నీచ రాజకీయాలు చేస్తున్నారని సునీత ధ్వజమెత్తారు.

### డ్వాక్రా మహిళలకు జగన్ చేసింది శూన్యం

విజయవాడ సెంట్రల్, పెనమలూరు, శ్రీకాకుళం, చంద్రగిరి నియోజకవర్గాల్లో వైకాపా అభ్యర్థులు ప్రలోభాలు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వీటిపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం వాలంటీర్లను గడప గడపకు పంపించి ఓటర్లను బెదిరింపులకు గురి చేస్తోంది. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వాలంటీర్లతో నిర్వహిస్తున్న సమావేశాన్ని అడ్డుకున్న టీడీపీ అభ్యర్థి రామాంజనేయులుపై దాడికి ప్రయత్నించారు. మహిళా దినోత్సవం పేరుతో డ్వాక్రా ఆర్పీలు, యానిమేటర్లకు బాపట్లలో వైసీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి తాయిలాలు ఇచ్చాడు.

నాడు చంద్రబాబు డ్వాక్రా మహిళలను ప్రపంచ చిత్రపటంలో నిలబెట్టారు. డ్వాక్రా మహిళా అంటే తన కాళ్ల మీద తను నిలబడి కుటుంబానికి ఆలంబనగా ఉండాలనే సదుద్దేశంతో చంద్రబాబు ఎంతో కృషి చేశారు. కానీ జగన్ రెడ్డి మాత్రం తన కార్యక్రమాలకు రాకపోతే రుణాలు ఇవ్వబోమని, కుటుంబసభ్యులకు పెన్షన్ కట్ చేస్తామని బెదిరించి డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేశాడు. ఐదు సంవత్సరాల జగన్ రెడ్డి పాలనలో డ్వాక్రా మహిళలకు చేసిన సంక్షేమం శూన్యమని సునీత మండిపడ్డారు.

జగన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని డ్వాక్రా సంఘాల మహిళలను ఓట్లు అడగడానికి వస్తున్నారు? అభయహస్తం పేరుతో డ్వాక్రా మహిళలు దాచుకున్న రూ.2 వేల కోట్లు కూడా జగన్ రెడ్డి దారి మళ్లించాడు. ఇళ్ల నిర్మాణాల పేరుతో డ్వాక్రా మహిళలు పొదుపు చేసుకున్న సొమ్మును కూడా జగన్‌రెడ్డి దొంగతనం చేశాడు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరోమారు గెలిపించకూడదని డ్వాక్రా మహిళలు గట్టిగా నిర్ణయించుకున్నారని సునీత అన్నారు.

### జగన్‌కు ఓటెయ్యరు

ఇచ్చిన హామీలను మరిచి డ్రాక్రా మహిళలు, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లను జగన్‌రెడ్డి మోసం చేశాడు. హక్కుల కోసం పోరాడిన అంగన్వాడీ మహిళలపై ఎస్మా ప్రయోగించి, పోలీసులతో కొట్టించి, వారిని ఇబ్బందులకు గురి చేశాడు. కానీ తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసింది. రంపచోడవరంలో ఒక అంగన్వాడీ టీచర్‌కు అభ్యర్థిగా టీడీపీ అవకాశం కల్పించింది. అవినీతి రహిత పరిపాలన కావాలి అంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలి... చంద్రబాబు రావాలి అని అన్ని వర్గాల ప్రజలు నిశ్చయించుకున్నారు. మరో 53 రోజుల్లో జగన్ రెడ్డి కుర్చీ మడతపెట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్ని ప్రలోభాలు, ఇబ్బందులు పెట్టినా మహిళలెవరూ జగన్ రెడ్డికి ఓటు వేయరు. తెలుగుదేశాన్ని గెలిపించేందుకు మహిళలు కంకణం కట్టుకున్నారని సునీత స్పష్టం చేశారు.

## దర్యాప్తునకు సహకరిస్తాం

**- సంధ్యా ఆక్వా కంపెనీ**

అమరావతి: విశాఖ పోర్టులో డ్రగ్స్ పట్టుబడిన వ్యవహారంలో సీబీఐ దర్యాప్తునకు అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్పష్టం చేసింది. రెండు దశాబ్దాలుగా తాము నిజాయతీతో, నిబద్ధతతో వ్యాపారం చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపింది. కాకినాడ జిల్లా కత్తిపూడిలో తాము కొత్తగా ఏర్పాటు చేసిన రొయ్యల మేత తయారీ ప్లాంట్‌కు అవసరమైన ముడి పదార్థం డ్రైడ్ ఈస్ట్ ను బ్రెజిల్‌లోని ఐసీసీ కంపెనీ నుంచి తెప్పించామన్నారు. ఆ కంపెనీ నుంచి తాము డ్రైడ్ ఈస్ట్ కొనుగోలు చేయటం ఇదే తొలిసారన్నారు. బ్రెజిల్‌లోని సంబంధిత మంత్రిత్వశాఖ ధ్రువీకరించిన మీదటే తాము 25 వేల కిలోల డ్రైడ్ ఈస్ట్ కొనుగోలు చేసి, మొత్తం సొమ్ము ముందుగానే చెల్లించామన్నారు. బ్రెజిల్‌లోని శాంటోస్ పోర్టు నుంచి లోడుతో బయలు దేరిన నౌక మధ్యలో జర్మనీలోని హ్యాంబర్గ్ పోర్టులో ఆగి, ఈ నెల 16వ తేదీన విశాఖ పోర్టుకు చేరిందన్నారు. ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారంతో.. సీబీఐ అధికారులు ఈ నెల 19వ తేదీన ఆ కంటెనయిర్‌ను తెరిచి, అందులోని 25 వేల డ్రైడ్ ఈస్ట్ ప్యాకెట్లలో కొన్నింటిని పరీక్షించారన్నారు. 20 ప్యాకెట్లను పరీక్షించగా వాటిల్లో మాదకద్రవ్యాలు ఉన్నట్లుగా తేలిందన్నారు. ఇదెలా జరిగిందో తమకూ అర్థం కావటం లేదన్నారు. ఏదేమైనా విలువలకు కట్టుబడి వ్యాపారం చేసే సంస్థగా సీబీఐ విచారణకు తాము పూర్తిగా సహకరిస్తామన్నారు. తమ సంస్థకు గతంలో ఎలాంటి మచ్చా లేదని, ఇక ముందుకూడా లేకుండా చూసుకుంటామన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు.

## ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యేకి పరాభవం

నెల్లూరు: నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి శుక్రవారం ఘోరపరాభవం ఎదురైంది. సొంత మండలమైన మర్రిపాడులోని చినమాచనూరులో సమస్యలపై అడుగడుగునా మహిళలు నిలదీశారు. సోమశిల డ్యాం చెంతనే ఉన్నప్పటికీ తాగు, సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు, వీధి దీపాలు వేయలేని వారికి రాజకీయాలు ఎందుకంటూ మేకపాటిపై మండిపడ్డారు. అయితే సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రజల పట్ల వైసీపీ ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రశ్నించిన వారిపై "యూజ్ లెస్ ఫెలో" అంటూ మేకపాటి నోరుపారేసుకున్నారు. చివరకు ఎన్నికల ప్రచారాన్ని మధ్యలోనే నిలిపేసి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వెళ్లిపోయారు. అయితే ఎమ్మెల్యే తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే ద్వారంపూడిని ఏకిపారేసిన జనం..

కాకినాడ: కాకినాడ సిటీ వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి శుక్రవారం ప్రచారంలో చుక్కెదురైంది. తొలిరోజు ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆయన్ను జనం నిలదీశారు. కాకినాడ ఏటిమొగలో ద్వారంపూడికి మత్స్యకారులు చుక్కలు చూపించారు. 'ఏటిమొగ వచ్చి ఎన్ని ఏళ్లయ్యింది? మా మత్స్యకారు లకు ఏం చేశావని ఇప్పుడు వచ్చి ఓట్లు అడుగుతు న్నావు' అంటూ నిలదీశారు. 'చెత్త మీద కూడా పన్ను వేస్తారా?' అని మహిళలు ఫైర్ అయ్యారు. మరోచోటకు వెళ్లినా కూడా మహిళలు ఎమ్మెల్యేను వదల్లేదు. ఓ మహిళ కూర్చొన్న చోటి నుంచే కదలకుండా ద్వారంపూడిని ఏకిపారేసింది. లేచి నిలబడి మాట్లాడమని కోరినా మత్స్యకార మహిళ ఖాతరు చేయలేదు.

ద్వారంపూడికి గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి. 'మీది అమ్ముడుపోయే జాతి..' అంటూ మత్స్యకారుల మనోభావాలను కించపరిచేలా గతంలో ద్వారంపూడి వ్యాఖ్యలు చేశారు. దీనిపై బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఏపీ ఫిషర్‌మెన్ జేఏసీ చైర్మన్ సైకం రాజశేఖర్‌డిమాండ్ చేశారు. 'ఖబడ్దార్ చంద్రశేఖర్‌రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే ఎన్నికల్లో నీ సంగతి తేలుస్తాం..' అని హెచ్చరించారు. 60 వేల మత్స్యకార ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి, ఆ జాతినే హేళన చేస్తూ అవమానిస్తావా? అని ధ్వజమెత్తారు. కుల దురహంకారి చంద్రశేఖర్‌రెడ్డిని తక్షణమే బర్తరఫ్ చేయాలని, లేదంటే ఆయన వ్యాఖ్యల వెనుక వైసీపీ ప్రభుత్వం ఉందని భావించాల్సి వస్తుందన్నారు. అనంతరం ద్వారంపూడి ఫొటోను చెప్పుతో కొట్టి, కాళ్లతో తొక్కుతూ నిరసన తెలిపారు.

### 12 మంది వాలంటీర్ల తొలగింపు

గుంటూరు: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 12 మంది వాలంటీర్లపై వేటు పడింది. ఈనెల 19న ప్రత్తిపాడు వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్‌తో సమావేశంలో వాలంటీర్లు పాల్గొన్నారు. సమావేశంలో ఫొటోల ఆధారంగా 12 మందిని అధికారులు తొలగించారు.

*విజయనగరంలో ఐదుగురు*

విజయనగరంలో ఐదుగురు వాలంటీర్లపై వేటు పడింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు విధుల నుంచి తొలగించారు. వైసీపీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు గరివిడి మండలం చుక్కవలసకు చెందిన నలుగురు వాలంటీర్లను తొలగిస్తూ ఎన్నికల అధికారి చర్యలు తీసుకున్నారు.

# విశాఖ పోర్టులో దొరికిన డ్రగ్స్‌పై సమగ్రవిచారణ జరపాలి

- మత్తు పదార్థాలను ఆదాయ వనరులుగా చూస్తున్న వైసీపీ ప్రభుత్వం
- తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లో విదేశాలకు డ్రగ్స్ మాఫియా జరుగుతుంది
- మండిపడ్డ టీడీపీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్యచౌదరి



రాజమండ్రి (చైతన్యరథం): బ్రెజిల్ శాంటోష్ పోర్ట్ నుంచి విశాఖ పోర్టుకు చేరుకున్న 25వేల కిలోల డ్రగ్స్ రాకెట్‌పై సమగ్ర విచారణకు ఆదేశించాలని కేంద్రప్రభుత్వాన్ని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. విశాఖ పోర్టులో తనిఖీలకు వచ్చిన సీబీఐ ,కష్టమ్స్ అధికారులను కంటైనర్ తెరవకుండా ఆపడానికి పోలీసులు ఎందుకు ప్రయత్నం చేశారని ఆయన ప్రశ్నించారు. రాజమండ్రిలోని తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడిన గోరంట్ల... డ్రగ్స్ దిగుమతిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రభుత్వ పెద్దల హస్తం లేకుండానే ఇన్ని వేల కోట్ల మాదకద్రవ్యాలను డ్రై ఈస్ట్ పేరుతో దిగువమతి చేశారా అని అన్నారు. గతంలో అనేక మార్లు మాదకద్రవ్యాలు దిగుమతి అయినట్లు ఆరోపణలు వచ్చాయని, వాటిపై విచారణ ఏమైందో తెలియదని, అయితే ఇపుడు విశాఖ తీరానికి చేరిన కంటైనర్ డ్రగ్స్ ను చూస్తుంటే ఇదేదో చిన్న విషయం కాదన్నారు. దీని వెనుక ఏదో రాకెట్ దాగివుందని, చేపల మేత తయారీలో వినియోగించే డ్రైఈస్ట్ పేరుతో దిగుమతి చేసుకున్న కంపెనీ వ్యవహారాలు వెనుక ఎవరున్నారు?. దీనికి కారకులు ఎవరో... ఆ సంస్థకు యజమానులు ఎవరో బయటకు తీయాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. వేల కిలోల వంతున డ్రగ్స్ రాష్ట్రానికి వస్తుంటే... రాష్ట్రంలో యువత ఏమైపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీని డ్రగ్స్ రాజధానిగా మార్చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో గెలవడం కోసం ప్రభుత్వమే డ్రగ్స్ రప్పించదా అనే అనుమానాలు కలుగుతున్నాయని గోరంట్ల అన్నారు. డ్రగ్స్ స్వాధీనం చేసుకునే సమయంలో ఏపీ పోలీసులు పోర్టు అధికారులు సహకరించకపోవడంతోనే ఏదో కుట్ర వుందని, అందుకే డ్రగ్స్ వ్యవహారంపై మొత్తానికి సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలకితీయాలని గోరంట్ల కేంద్రప్రభుత్వాన్ని కోరారు. ఇక రాజమండ్రిలో గంజా, బ్లేడ్ బ్యాచ్‌లను రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ పెంచిపోషిస్తున్నారని, తనకు ఏమీ సంబంధంలేని విషయంలో నన్ను లాగితే ఊరుకునేదిలేదని గోరంట్ల అన్నారు. గంజాయి కేసులో దొరికిన వ్యక్తి ఎంపీ అనుచరుడు కాదా అని ఆయన ప్రశ్నించారు. వారు చేసిన తప్పులను వేరొకరి మీదకు నెట్టేయడం వైసీపీకి అలవాటేనని ఎంపీ భరత్ పై గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

- టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం తాతయ్యకు వినతిపత్రం అందించిన కమిటీ సభ్యులు

జగ్గయ్యపేట (చైతన్యరథం): దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకి దివ్యాంగుల కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు. పట్టణంలో టీడీపీ జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజేపీ ఉమ్మడి పార్టీల అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో జగ్గయ్యపేట నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు వద్దేపూడి ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో దివ్యాంగుల పెన్షన్లు పెంచాలని టీడీపీ మేనిఫెస్టోలో పెట్టాలని శ్రీరాం తాతయ్యకి వినతి పత్రాన్ని అందజేశారు.

దివ్యాంగుల సమస్యల పైన స్పందించిన తాతయ్య మీ సమస్యల పైన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోనే విజయలక్ష్మి, వడ్డెంపుడి అచ్చయ్య, చీకటిమల్ల రామకృష్ణ, గడుపుడి శ్రీనివాసరావు, రవి, శ్రీనివాస్, నరసింహారావు, కిరణ్, కోటేశ్వరరావు, హరి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## నీటి వనరుల అదృశ్యం ప్రాణి కోటికి శాపం




- టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు
- రంగన్నగూడెంలో ఘనంగా ప్రపంచ జల దినోత్సవ వేడుకలు

గన్నవరం (చైతన్యరథం): ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలమని అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరువైతే మానవాళి మనుగడ కే ప్రమాదమని జల వనరుల రంగ నిపుణులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో కమ్యూనిటీ హాలులో శుక్రవారం ఉదయం రంగన్న గూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్.ఆర్.డి.ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ జలదినోత్సవాన్ని ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యా ర్థినీ, విద్యార్థులకు గ్రామస్తులకు జలవనరుల ప్రాముఖ్యంపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ...

ప్రపంచంలో మాన వాళి కి అందుబాటులో ఉన్న జలాల్లో 97 శాతం ఉప్పు నీరుగా సముద్ర జలాల రూపంలో ఉం టుందని, రెండు శాతం ఘన రూపంలో (ఐస్)గా ఉంటుందని మిగిలిన ఒక్క శాతం కోస మే మనం నిరంతరం పోరాటం చేస్తూ ఉంటామని విద్యార్థి దశలోనే నీటి వృధాను అరి కట్టడం, తక్కువ నీటిని వినియోగించే వస్త్రాలను ధరించటం, నీటి సరఫరా వ్యవస్థలో లీకే జీలు రూపంలో వృధాలు లేకుండా చూసుకోవడం, తక్కువ నీటి వినియోగంతో పండించే ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం, నదులు,సరస్సులు ఇతర ఉపరితల నీటి వ్యవస్థ లలో ఆహార పదార్థాలను రసాయనాలను ఇతర వ్యర్థాలను వేయకుండా నియం త్రిస్తూ నీటిని కాలుష్యం బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత భావితరాలపై ఉందన్నారు.



ప్రత్తిపాడు (మండలం) గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైస్సార్సీపీని వీడి నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి అసెంబ్లీ అభ్యర్థిని వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీ లో చేరారు... ప్రత్తిపాడు గ్రామం లో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో అమె టీడీపీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు....పార్టీలో చేరిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఎన్టీయే కూటమితో వైసీపీ వెన్నులో వణుకు

- రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తులు
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఎన్టీయే కూటమి సమన్వయ కమిటీ సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బొండా ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీయే కూటమితో వైసీపీ వెన్నులో వణుకు మొదలైందని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే జనసేన, కేంద్రంలోని బీజేపీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. శు క్రవారం ఉదయం సింగ్ నగర్ షాధిఖాన వద్ద ఎన్టీయే కూటమి నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... దేశాన్ని ప్రపంచ పటములో శక్తివంతమైన దేశముగా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీది అని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. దేశవ్యాప్తంగా అనేక సంస్థలు నిర్వహించిన సర్వేలలో ఎన్టీయే కూటమి విజయం సాధించ బోతుందని అన్నారు. వైసీపీకి వచ్చే ఎన్నికల్లో 175కి 175 సీట్లు వస్తాయనే నమ్మకం ఉంటే ఎందుకు అభద్రతా భావంలో ఉన్నారో చెప్పాలన్నారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని బొండా ఉమా పేర్కొన్నారు.

బీజేపీ సెంట్రల్ నియోజకవర్గ కన్వీనర్ నామిశెట్టి వెంకట్ మాట్లాడుతూ... సెంట్రల్ నియోజకవర్గాన్ని 2014 నుండి 2019 వరకు బొండా ఉమామహేశ్వరరావు ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి కనబడటం లేదని, గత తెలుగుదేశం హయాంలో చేసిన పనులే ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీ సైతం బొండా ఉమా గెలుపులో పాలుపంచుకుంటుందన్నారు. కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం ఎప్పుడు దిగిపో తుందా? అని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో బొండా ను గెలిపించాలని కోరారు. బొలిశెట్టి వంశీకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధి కోసమే తాము ఎన్డీయేలో భాగస్వామ్యం కావడం జరిగిందని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు.

దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం అసన్నమైందన్నారు. ఎన్టీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంట నే ప్రతి ఒక్కరి సంక్షేమంతో పాటు అభివృద్ధి అందిస్తామని అన్నారు. పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంపయర్రంపాలెంలో మూడు సంవత్సరాల్లో ఏడు కోట్ల రూపాయలు అభివృద్ధి చేసిన జ్యోతుల

- నియోజవర్గ ఐటీడీపీ చాంపియన్ ఉంగరాల గణేష్
- పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) : మండలంలో ఇర్రిపాక జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు గోకవరం మండలం రంపయర్రంపాలెం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఒక పోస్టర్ రూపొందించి ఆ పోస్టర్ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆవిష్కరించారు. జగ్గంపేట నియోజకవర్గం ఐటీడీపీ ఛాంపియన్ ఉంగరాల గణేష్ మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి పని చేసే నాయకుడు జ్యోతుల నెహ్రూ అని, మా గ్రామాభివృద్ధి, పిల్లల భవిష్యత్తు గుర్తుంచుకుని మా గ్రామంలో ఏడు కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఇంకా కోటి 78 లక్షల రూపాయలు ఆగిపోయాయని మళ్లీ గ్రామంలో నియోజకవర్గంలో అభివృద్ధి చేసే సత్తా ఉన్న నాయకులు టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూను గెలిపించుకోవాలని కోరుతూ ప్రత్యేక పోస్టర్ రూపొందించి, విడుదల చేసి రంపయర్రంపాలెం, పెంటపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఈది అశోక్,నవనాసి గణపతి, గుడిసే లక్ష్మీనారాయణ, చేర్ల నాని, నవనాసి వెంకన్న పాల్గొన్నారు..

# అరాచక ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలిద్దాం

**- ప్రజాస్వామ్య పాలనందించే కూటమిని గెలిపించుకుందాం**

**- ఎన్డీఏ కూటమి నేతల సమావేశంలో వర్ల కుమార్ రాజా పిలుపు**

పామర్రు (చైతన్యరథం): ఐదు సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న అవస్థలకు ఓటు అనే ఆయుధంతో స్వాంతన చేకూర్చేందుకు అంతా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పార్టీ పేర్కొన్నారు. పామర్రు పట్టణంలో ఎన్డీఏ కూటమి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల్ని పీల్చి పిప్పి చేశారు. ధరలు, పన్నులు, అప్పులతో ఒక్కో కుటుంబంపై దాదాపు 8 లక్షల చొప్పున భారం మోపాడు. విద్యుత్ ఛార్జీలు పెంచి, అప్పులతో రూ.64 వేల కోట్ల భారం మోపాడు. పెట్రోల్ డీజిల్ ధరల గురించి ఎన్నికలకు ముందు నానా యాగీ చేసి.. అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ ధరల్లో ఏపీని అగ్రస్థానంలో నిలిపాడు. చివరికి చెత్తపై కూడా పన్నులేసి ప్రజల్ని పిండేస్తున్నాడు. ఎన్నికలకు ముందు వందలాది హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా పక్కాగా అమలు చేయకుండా మోసం చేశాడు. జాబ్ క్యాలెండర్, 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ పేరుతో యువతను దగా చేశాడు. గంజాయి, కల్తీ మద్యంతో ఇన్నాళ్లూ యువత జీవితాను చిత్తు చేశాడు. ఇప్పుడు ఏకంగా లక్ష కోట్ల విలువైన 25 వేల కిలోల డ్రగ్స్ అక్రమంగా దిగుమతి చేసి యువత జీవితాలను నాశనం చేసేందుకు సిద్ధమయ్యాడు. జగన్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదు. విద్య, ఉద్యోగం, ఉపాధి, రైతు, మహిళ అన్ని వర్గాలూ అవస్థలు పడుతున్నారు. వ్యాపారాలను నాశనం చేశాడు. జేట్యాక్స్ బాదుడుతో పరిశ్రమలు పారిపోయాయి. ఇలాంటి జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టినపుడే రాష్ట్రం బాగుపడుతుంది. ప్రజాస్వామ్య దేశంలో నియంతలకు చోటు లేదు. నియంతలను మించిన నియంతలా వ్యవహరించే జగన్ రెడ్డికి రాష్ట్రంలో అస్సలు చోటు ఉండకూడదు. అందుకోసమే తెలుగుదేశం జనసేన బీజేపీ నేతలు కలిసి కట్టుగా ఎన్నికలకు వెళ్తున్నాం. జగన్ రెడ్డిని గద్దె దించడమే ఉమ్మడి అజెండాగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు.



# గుంటూరు గడ్డపై మరల టీడీపీ జెండా ఎగరేస్తాం



**- టీడీపీ అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు గడ్డపై మరోసారి తిరుగులేని మెజార్టీతో టీడీపీ జెండా ఎగరవేయనున్నామని గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళ మాధవిలు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 49 డివిజన్ వేలంగి నగర్ వద్ద నుండి ఇరువురు నేతలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి మరియు మహాత్మ జ్యోతిరావుపూలే, ఎన్టీఆర్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డివిజన్‌లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. తొలిసారి ప్రచారానికి విచ్చేసిన పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రత్యేకంగా రూపొందించిన ఎన్నికల ప్రచార వాహనంపై పెమ్మసాని చంద్రశేఖర్, గళ్ళ మాధవి, ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, బీజేపీ నేత వందు సాంబశివరావు, నిమ్మల శేషయ్య, మద్దిరాల మ్యానిలతో కలసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం డివిజన్లోని ఇంటింటికి తిరిగి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమకు కరెంటు బిల్లులు అధికంగా వచ్చాయనే కారణంతో ప్రభుత్వ పథకాలను తొలగించారని, కొన్నిచోట్ల డ్రైనేజీ వ్యవస్థ కూడా సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో గల్లా మాధవి మమేకమై మాట్లాడుతూ... తాను అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం. పేద ప్రజల సాధక, బాధకాలు తనకు తెలుసునని,పేద వాడికి కుడి చేతితో ఇచ్చి, ఎడమ చేతితో లాక్కునే దుష్ట వైసీపీ పాలనే అంతంగా ముందడుగు వేద్దామని మాధవి వారికి పిలుపునిచ్చారు. దళితుల అంతం - తన పంతం అనే మాదిరిగా జగన్ రెడ్డి వారిని ఊచకోత కోసారన్నారు. గత టీడీపీ హయాంలో ప్రతి క్రిస్మస్ కు పండుగ కానుక ఇచ్చేవారమని, కార్పొరేషన్ లోన్లు, యువతకు సబ్సిడీపై కార్లు అందజేసామని మాధవి గుర్తు చేశారు. ఇప్పటి వైసీపీ దళితుల ఆస్తులను, క్రిష్టియన్ చారిటీ ఆస్తులను వైసీపీ నేతలు కాజేశారని ఆమె దుయ్యబట్టారు. తాము గెలిచిన వెంటనే ఇక్కడి డివిజన్ సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని, నియోజకవర్గ ప్రజల కోసం తమ ఇంటి తలుపులు తెరిసే ఉంటాయని గల్లా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు తెలగతోటి సుధీర్, సలిమిటి మార్క్ పెండ్యమ్ వెంకటేశ్వర్లు మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కొత్తపేటలో అక్రమ ఇసుక త్రవ్వకాలు నిలుపుదల చెయ్యాలి

**– జిల్లా కలెక్టర్, ఎస్ పి లకి ఫిర్యాదు చేసిన సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా కొత్తపేట నియోజక వర్గంలో కొన్ని గ్రామాలలో వైసిపి నాయకుల అధ్వర్యంలో పలు ర్యాంపులలోఅక్రమ ఇసుక త్రవ్వకాలు నిలుపుదల చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్,ఎస్ పి లకు కొత్తపేట టిడిపి,జనసేన,భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిర్యాదు చేశారు. కొత్తపేట మండలం మందపల్లి, రావుల పాలెం మండలం ఊబలంక, గోపాలపురం, ఆలమూరు మండలం జొన్నాడ ఇసుక రీచ్లు నుండి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా అధికారులు పర్యవేక్షణా లోపం కారణంగా అక్రమంగా మట్టి, బొండు మట్టి విచ్చలవిడిగా తవ్వకాలు, రవాణా జరుగుతుందని అన్నారు. ఇసుక తవ్వకాలు, రవాణా నిబంధనలను అతిక్రమించి జరుపుతున్నారని బొబ్బర్లంక బ్యారేజి దగ్గరగా 500 మీటర్లు లోపులో అక్రమంగా ఇసుక, బొండు తవ్వకాలు జరుపుతున్నారని తెలిపారు. దీనివలన ధవళేశ్వరం బ్యారేజి మనుగడుకు ప్రమాదం వాటిల్లవచ్చుని కావునా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.ఈ అక్రమ మైనింగు కారణంగా కోట్లాది రూపాయలు అక్రమార్కులు పాలవుతోందని,అక్రమంగా దోచుకుంటున్న ఈ డబ్బును ఎన్నిలలో ఓటర్లును ప్రలోభ పరచడానికి వినియోగించే అవకాశం ఉందని,అక్రమార్కులుపై మీరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని వివరించారు. ఇసుక రీచ్లో అనుమతులు లేని తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాము.ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా కు పాల్పడుతున్న సిండికేట్లు, వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సత్యానంద రావు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామ కృష్ణ, దర్నాల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, మాసాబత్తుల ఆనందరావు, యల్లమిల్లి జగన్మోహనరావు, తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబీ, జంపన ఫణీంద్రవర్మ, బొక్కా కుమార్, దండు విజయ్, చిట్టిరెడ్డి బూసి విష్ణు,చింతా భాస్కరరెడ్డి, కోట వెంకటేశ్వ రరావు, చింతా శ్రీరామ రెడ్డి,చిట్టూరి శ్రీను,పప్పుల బుజ్జి, దాసరి గణేష్, చల్లపూడి నాగేశ్వరరావు, వీరి గోపి,సత్తి శ్రీనివా సరెడ్డి, నాన వరప్ప నాగరాజు, బండారు వీరబాబు, ముత్యాల బాబ్జి పాల్గొన్నారు.

# జగన్ పాలనలో డ్రగ్ క్యాపిటల్‌గా విశాఖ

**- డ్రగ్స్ మాఫియా మూలాలపై సీబీఐ విచారణ జరిపించాలి**

**- బ్రెజిల్ దేశాధ్యక్షునికి విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్ చేశారు?**

**- మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ హయాంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ నెం.1 స్థానంలో నిలిస్తే... జగన్‌రెడ్డి ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ రవాణాలో రాష్ట్రం నెం.1 స్థానానికి చేరిందని... వైసీపీ పాలనలో విశాఖ డ్రగ్ క్యాపిటల్‌గా మారిపోయిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. విశాఖలో పట్టుబడిన కంటెయినర్‌లో మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర మత్తు పధార్థాలున్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందని అన్నారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులోని తన కార్యాలయం నుంచి మోహనకృష్ణ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. "గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ.21వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు ఏకంగా డ్రై ఈస్ట్‌తో కలిపి రూ.50 వేల కోట్ల విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్ వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సీబీఐ తన నివేదికలో వెల్లడించింది. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయి. విశాఖలో డ్రగ్స్ సీజ్ చేయడానికి వెళ్లిన సమయంలో స్థానిక పోలీసులు తీవ్రంగా ప్రతిఘటించారని సీబీఐ అధికారులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నది నిజం కాదా? తాడేపల్లి ప్యాలెస్ ప్రమేయం లేకుండా సీబీఐ అధికారుల్ని స్థానిక పోలీసులు అడ్డుకోగలరా? ఈనెల 16వ తేదీన కంటెయినర్ వస్తే, 20వ తేదీ వరకు సీబీఐ అధికారుల్ని ఎందుకు నిలువరించారు?. డ్రగ్స్ కుంభకోణం వెనుక తాడేపల్లి ప్యాలెస్ హస్తం ఉంది. దీని సీబీఐ సమగ్ర విచారణ చేపట్టాలి. డ్రగ్స్ దిగుమతి అయిన బ్రెజిల్ అధ్యక్షుడి ఎన్నిక రోజున విజయసాయిరెడ్డి ట్వీట్ చేయడం ఆశ్చర్యకరం. కూనం వీరభద్రరావు స్వగ్రామం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు వీధిమూడిలో వైసీపీ ఫ్లెక్సీలు వేశారు. ప్రాంతీయ పార్టీకి చెందిన ఎంపీ విజయసాయిరెడ్డి బ్రెజిల్ దేశాధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పాల్సిన అవసరం ఏంటో నేడు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్ కంటెయినర్‌తో బట్టబయలైంది." అని మన్నవ మోహకృష్ణ తన లేఖలో వ్యాఖ్యానించారు.

# నందిగామ లో వైఎస్సార్సీపీ జీరో

**- వైసీపీ పార్టీని వీడి టీడీపీలోకి చేరిన 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి**



**విజయవాడ (చైతన్యరథం) :** నందిగామలో వైసీపీ పార్టీ జీరో అని, పట్టణంలో 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్ని ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. శుక్రవారం నాడు విజయవాడ గురు నానక్ కాలనీ నందు తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయం నందు నందిగామ పట్టణానికి చెందిన 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, మాజీ ఎంపీటీసీ ప్రత్తిపాటి జయరామారావు, తొమ్మిదవ వార్డు వైఎస్ఆర్సీపి ఇంచార్జ్ కృపారావు, అతోటి నాగరాజు, ఇంద్రకంటి కాశి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతల బృందం, తెదేపా,భాజపా,జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ విజయవాడ ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ.. అధికార పార్టీ నుండి ఆగని వలసలు, సాగని ఎత్తుగడలు, నాలుగు సంవత్సరాల పది నెలల నియంతృత్వ పాలనపై ప్రజలే కాదు ప్రజా ప్రతినిధులు కూడా తిరగబడుతున్న తీరు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు.

నందిగామ వైయస్సార్ పార్టీ నుండి టీడీపీలోకి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు పార్టీ మారుతున్న తీరు త్వరలోనే నందిగామ వైఎస్సార్సీపీ ఖాళీ అవుతుందన్న సంకేతాన్ని తెలియజేస్తున్నాయని కేశినేని చిన్ని అన్నారు.



**పెదకూరపాడు మండల కేంద్రంలోని ముస్లిం నాయకులతో సమావేశమై స్థానిక పరిస్థితులపై సమీక్షించి మైనారిటీ వర్గాలను టీడీపీకి మరింత దగ్గర చేసి టీడీపీ, జనసేన, బిజెపి కూటమి ని అధికారంలో తెచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెదకూరపాడు నియోజక వర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ కోరారు.**

# అట్టహాసంగా ప్రారంభమైన ఐపీఎల్ 2024



ఐపీఎల్ 2024 సీజన్ అట్టహాసంగా ఆరంభమైంది. మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ తన పాటలతో అభిమానులను ఉర్రూతలూగించాడు. దేశభక్తి పాటలతో సందడి చేశాడు. మాత్ఝేఝ సలామ్ అంటూ తన గాత్రంతో అలరించాడు. మరో సింగర్ సోనూ నిగమ్ సైతం గూజ్ బంప్స్ వచ్చే పాటలతో సందడి చేశాడు.

అంతకుముందు బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తమ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. ఈ ఆరంభ వేడుకలకు బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, సెక్రటరీ జై షా, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధూమల్, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఐపీఎల్ 2024 సీజన్ ట్రోఫీని డిఫెండింగ్ ఛాంపియన్ సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ పట్టుకొచ్చాడు. ఆర్‌సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ స్టేజీ పైకి రాగా అందరూ ట్రోఫీతో ఫొటోలకు ఫోజిచ్చారు. కళ్లు జిగేల్‌మనిపించే లైట్లు, లేజర్ షోలు, బాణాసంచా విన్యాసాలతో కిక్కిరిసిన చెపాక్ మైదానంలో ఐపీఎల్ 2024 సీజన్‌కు తెరలేచింది.

ఆరంభ వేడుకలకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం ఏఆర్ రెహ్మాన్, సోనమ్ నిగమ్‌తో పాటు అక్షయ్ కుమార్‌ల ప్రదర్శనలకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. రెండు నెలల పాటు నాన్ స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్ అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

చెన్నై సూపర్ కింగ్స్, ఆర్‌సీబీ మధ్య తొలి మ్యాచ్ జరుగుతుండగా.. టాస్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ ఫాఫ్ డూప్లెసీ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. రెండు నెలలుగా క్రికెట్ కు పూర్తిగా దూరమైన కింగ్ విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ తో తిరిగి గ్రౌండ్ లోకి దిగాడు. అటు కెప్టెన్సీ వదులుకున్నాక ధోనీ కూడా తొలి మ్యాచ్ ఆడుతున్నాడు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో తొలి మ్యాచ్ లో ఆడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ జట్టును పరిశీలిస్తే.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, రచిన్ రవీంద్ర, అజింక్య రహానే, డారిల్ మిషెల్, రవీంద్ర జడేజా, మహేంద్ర సింగ్ ధోనీ, సమీర్ రిజ్వీ, దీపక్ చాహర్, మహీష్ తీక్షణ, ముస్తాఫిజుర్ రెహమాన్, తుషార్ దేశ్ పాండే ఉన్నారు. అలాగే సబ్ టిట్యూట్ ఆటగాళ్లుగా శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, షేక్ రషీద్, నిశాంత్ సంధు, మొయిన్ అలీ ఉన్నారు.

అలాగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో కెప్టెన్ ఫాఫ్ డూప్లెసీ, విరాట్ కోహ్లీ, రజత్ పటీదార్, గ్లెన్ మ్యాక్స్ వెల్, కామెరూన్ గ్రీన్, దినేష్ కార్తీక్, అనుజ్ రావత్, కర్ణ్ శర్మ, అల్జారీ జోసెఫ్, మయాంక్ దాగర్, మొహమ్మద్ సిరాజ్ ఉన్నారు. మరోవైపు ఈసారి ఐపీఎల్ సీజన్ కు చెన్నై కెప్టెన్ గా ఉంటాడని భావించిన మహేంద్ర సింగ్ ధోనీ చివరి నిమిషంలో తప్పుకుని రుతురాజ్ గైక్వాడ్ కు బాధ్యతలు అప్పగించాడు. దీంతో ఐపీఎల్ లో తొలిసారి గైక్వాడ్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు.







# 'దేవర'లో మరాఠీ బ్యూటీ..



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా 'దేవర'. ఎన్టీఆర్ ఊరమాస్ అవతారంలో కనిపించనున్న ఈ సినిమా కోసం ఆయన అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో మరాఠీ బ్యూటీ నటించనుందంటూ కొన్నిరోజుల నుంచి వస్తున్న వార్తలు నిజమయ్యాయి. నటి శ్రుతి మరాఠే ఇందులో నటిస్తున్నట్లు ఆమె స్వయంగా వెల్లడించారు. ఇప్పటికే ఇందులో జాన్వీకపూర్ తంగం అనే పాత్రలో కనిపించనున్నట్లు మూవీ టీమ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్రుతి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నేను 'దేవర'లో నటిస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలిసింది. ఈ సినిమా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. అందులో నేను దేవరకు భార్యగా కనిపిస్తాను. ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని చెప్పారు. దీంతో ఇందులో ఇద్దరు హీరోయిన్లు అనే విషయం ఖరారైంది. అలాగే ఇందులో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారనే వార్తలకు కూడా బలం చేకూరింది. 'దేవర' సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమవుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు. తొలుత ఈ మూవీ మొదటిభాగాన్ని ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావించారు. అయితే కొన్ని కారణాల వల్ల దీని విడుదలను అక్టోబర్ 10కి వాయిదా వేశారు.

# బాలీవుడ్‌లోకి "ఉప్పెన"

## హీరోయిన్‌గా ఖుషి కపూర్





వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి నటించిన యూత్‌ఫుల్ రొమాంటిక్ డ్రామా 'ఉప్పెన'. బుచ్చిబాబు దర్శకత్వం వహించిన ఈ చిత్రం హిట్ టాక్‌ను సొంతం చేసుకుని అవార్డులను తెచ్చింది. ఇప్పుడీ సినిమాను హిందీలో రీమేక్ చేయాలని భావిస్తున్నారు. బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ స్వయంగా ఈ రీమేక్ గురించి వెల్లడించారు.. రామ్‌చరణ్ తాజా చిత్రం ఆర్16 పూజా కార్యక్రమానికి జాన్వీతో పాటు బోనీకపూర్ హాజరయ్యారు. ఆ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. బుచ్చిబాబు 'ఉప్పెన' చూశాను. చాలా నచ్చింది. దీన్ని హిందీలో రీమేక్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. నా చిన్న కూతురు ఖుషీ కపూర్‌ను కూడా 'ఉప్పెన' చూడమని చెప్పాను' అన్నారు. దీంతో త్వరలోనే ఈ చిత్రం రీమేక్ కావడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే ఇందులో హీరోగా ఎవరిని తీసుకుంటారు.. తెలుగులో హిట్ అయినట్లు హిందీలోనూ అవుతుందా.. అంటూ అప్పుడే బాలీవుడ్‌లో రకరకాల కథనాలు మొదలయ్యాయి.

ఇప్పటికే ఖుషీ కపూర్ రెండు క్రేజీ ఆఫర్లు సొంతం చేసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోలు అమిరాన్, సైఫ్ అలీఖాన్ కుమారుల సినిమాల్లో ఆమె నటించనున్నారట. కరణ్ జోహార్ నిర్మిస్తోన్న 'నాదనియాన్' చిత్రంలో సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం ఖాన్ హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఖుషీని తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే, అమిరాన్ కుమారుడు జునైద్ ఖాన్‌తోనూ ఆమె జోడీ కట్టనున్నట్లు తెలుస్తోంది. తమిళంలో విజయం సాధించిన 'లవ్‌టుడే'ను బాలీవుడ్‌లో రీమేక్ చేయనున్నారని.. ఇందులో జునైద్ సరసన ఆమె నటించనున్నట్లు సమాచారం. ఇదంతా చూస్తుంటే త్వరలోనే జాన్వీలానే ఖుషీ కూడా వరుస సినిమాలతో బిజీ అయ్యేలా కనిపిస్తున్నారు.

# టిల్లు స్క్వేర్‌కు యూ/ఏ సర్టిఫికెట్



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటించిన చిత్రాల్లో "డీజే టిల్లు" తనకి పెద్ద బ్రేక్ ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. మరి ఆ చిత్రానికి సీక్వెల్‌గా "టిల్లు స్క్వేర్"ని ఇప్పుడు తీసుకురాబోతున్న సంగతి కూడా తెలిసిందే. మరి దీనిపై కూడా మంచి బజ్ నెలకొనగా ఈ సినిమా ఫైనల్‌గా ఈ నెల 29వ విడుదలవుతుంది. మరి సమయం దగ్గరకి పడుతుండగా అన్ని పనులు ఈ చిత్రం కంప్లీట్ చేసుకుంటూ వస్తూ రిలీజ్‌కి ముందుగానే సెన్సార్ కార్యక్రమాలని కూడా పూర్తి చేసేసుకుంది. మరి ఈ సినిమాకి సెన్సార్ వారు యూ/ఏ సర్టిఫికెట్‌ని అందించినట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. అయితే ఈ చిత్రంపై అడల్ట్ కంటెంట్ విషయంలో ఓ టాక్ ఉన్న సంగతి తెలిసిందే.

దీనిపై రీసెంట్ గానే మేకర్స్ కూడా క్లారిటీ ఇచ్చారు. ఇది ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమా అని తెలిపారు. అయినా చాలా మంది ఈ సినిమా ఏ సర్టిఫికెట్ రావచ్చనే అనుకున్నారు. కానీ దానికి భిన్నంగా సెన్సార్ యూనిట్ యూ/ఏ ఇచ్చారు. దీనితో మరోసారి టిల్లు బాయ్ తన మ్యాడ్ ఎంటర్‌టైనింగ్ రైడ్‌కి సిద్ధం అవుతున్నాడని చెప్పాలి.

# కేజ్రీవాల్‌కు ఆరు రోజుల కస్టడీ విధించిన కోర్టు

**- నా జీవితం దేశానికి అంకితం అంటూ కీలక వ్యాఖ్యలు మ - రూ.100 కోట్లు డిమాండ్ చేశారని ఈడీ ఆరోపణ**



**ఢిల్లీ:** లిక్కర్ కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు 6 రోజుల కస్టడీ విధించింది. దీంతో ఈ నెల 28 వరకు కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి తీసుకుని విచారించనుంది. శుక్రవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను 10 రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరింది. కాగా, ఆరు రోజుల కస్టడీకే కోర్టు అనుమతించింది. ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది.

తనను అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలంటూ కేజ్రీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించిన కొద్దిసేపటికే ఆయన్ని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. "నేను జైలులో ఉన్న బయట ఉన్న నా జీవితం దేశానికి అంకితం" అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పంజాబ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సౌత్ గ్రూపునకు చెందిన కొందరు నిందితుల నుంచి కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేశారని ఈడీ తరఫు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు రౌస్ అవెన్యూ కోర్టుకు తెలిపారు. కాగా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం మొదటి నుంచీ జరిగింది. అందరూ అనుకున్నట్లుగానే ఆయన్ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అంతకంటే ముందు.. శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కేజ్రీవాల్ ఇంటి వద్ద, ఈడీ కార్యాలయం వద్ద కేంద్ర భద్రతా బలగాలను భారీగా మోహరిం చారు. ఆప్ నేతలు, కార్యకర్తలు కేజ్రీవాల్ ఇంటి వద్దకు వచ్చినా.. వారందరినీ నిలువరించారు భద్రతా సిబ్బంది. ఇప్పటికే ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియా, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవితను ఈడీ అరెస్ట్ చేసింది. వీరితోపాటు మరికొంత మంది నేతలు ఏడాదికిపైగా జైళ్లలో మగ్గుతున్నారు.

2022లో ఈ కేసులు వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ఈడీ వేసే ప్రతి అడుగు.. తీసుకునే ప్రతి నిర్ణయం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఈ కేసు చివరి అంకానికి చేరుకుంది. మరి ఈ కేసులో ఈడీ ఏం తేలుస్తుంది? న్యాయస్థానాలు ఏం తీర్పునిస్తాయి? అనేది ముందు ముందు చూడాలి. అయితే, ఈ కేసులో ఇప్పటి వరకు అనేక మంది ప్రముఖులను అరెస్ట్ చేశారు. వారిలో ఢిల్లీకి చెందిన ప్రముఖులతో పాటు.. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు.

**రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపర్చిన ఈడీ..**

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీని నిన్న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ వైద్య పరీక్షల అనంతరం ఆప్ నేతను కోర్టులో ప్రవేశ పెట్టారు.

ఈ మేరకు మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై ఈడీ కోర్టుకు వివరించింది. 28 పేజీల రిమాండ్ రిపోర్ట్‌ను ఈడీ కోర్టు ముందు ఉంచింది. సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ఈడీ తరఫున వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్ అని, మద్యం పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని కోర్టుకు వివరించారు.

'మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్. పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇందులో సౌత్ గ్రూప్‌నకు అనుకూలంగా వ్యవహరించారు. ఇది రూ.వంద కోట్ల స్కామ్ కాదు.. రూ.600 కోట్ల స్కామ్. ఇందులో కేజ్రీవాల్‌కు రూ.300 కోట్లు అందాయి. పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టింది ఈ డబ్బే. రూ.45 కోట్లు హవాలా ద్వారా గోవాకు పంపారు. ఆప్, సౌత్ గ్రూప్‌ల మధ్య విజయ్‌నాయర్ వారధిగా ఉన్నాడు. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలూ సేకరించాం. మా దగ్గర అన్ని ఆధారాలూ ఉన్నాయి' అని ఈడీ వివరించింది. ఈ కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను పది రోజులు కస్టడీకి కోరింది. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. న్యాయమూర్తి తీర్పుపై ఉత్కంఠ కొనసాగుతోంది. విచారణ నేపథ్యంలో కోర్టు వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**జైలు నుంచే ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని నడిపించవచ్చా?**

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అవసరమైతే జైలు నుంచే ప్రభుత్వాన్ని నడుపుతారని 'ఆప్' చెబుతోంది. మరోవైపు, నైతిక బాధ్యత వహించి కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అయితే, కేజ్రీవాల్‌ను జైలుకు పంపితే అక్కడ్నించే ఆయన పాలన సాగించవచ్చా అనేదే ప్రశ్న? ఇక్కడ చట్టం ఏమి చెబుతోందనే దానిపై విశ్లేషణ జరుగుతోంది.

**అరెస్టు నుంచి రక్షణ?**

రాజ్యాంగంలోని 361 అధికరణ ప్రకారం, రాష్ట్రపతి, రాష్ట్ర-కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లకు వారి పదవీ కాలం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్స్ జరగకుండా రక్షణ ఉంటుంది. అధికార విధుల నిర్వహణకు ఎలాంటి అడ్డు ఉండదు. అయితే, ఈ వెలుసుబాటు ప్రధానమంత్రికి కానీ, ముఖ్యమంత్రులకు కానీ లేదు. రాజ్యాంగంలోని సమానత్వ హక్కు ప్రకారం చట్టం ముందు అందరూ సమానమేనన్న పరిధిలోకే వారు కూడా వస్తారు. అయితే అరెస్టయ్యారనే ఏకైక కారణంగా పదవి నుంచి ఆటోమాటిక్‌గా డిస్‌క్వాలిఫై అవ్వడం ఉండదు.

**జైలు నుంచి కేజ్రీవాల్ తన సర్కార్‌ను నడిపించొచ్చా?**

జైలులో ఉంటూ తన కార్యాలయ బాధ్యతలను సీఎం నడిపంచడం లాజికల్‌గా ఆచరణ సాధ్యం కాదు. అయితే అలా చేయకూడదనే లీగల్ అడ్డంకులైతే లేవు. చట్టం ప్రకారం, ఏదైనా కేసులో దోషిగా నిర్ధారణ అయితేనే ముఖ్యమంత్రిపై అనర్హత వేటు పడటం లేదా తొలగింపు ఉంటుంది. ఇప్పటికిప్పుడైతే, అరవింద్ కేజ్రీవాల్ దోషిగా నిరూపణ కాలేదు. ఒక ముఖ్యమంత్రిని రెండు కారణాలపై తొలగించడం జరుగుతుంది. అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయినప్పుడు కానీ, ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అరెస్టుకు ముందు కానీ అరెస్టు తర్వాత కానీ ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన సందర్భాలు లేకపోలేదు. తాజాగా హేమంత్ సోరెన్ వ్యవహారమే ఇందుకు ఒక ఉదాహరణ. హేమంత్ సోరెన్ ఈ ఏడాది జనవరి 31న ఈడీ అరెస్టుకు ముందే రాజీనామా చేశారు. ఆయన స్థానంలో జార్ఖండ్ కొత్త ముఖ్యమంత్రిగా చంపయి సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు.

**సునీతా కేజ్రీవాల్ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు.**

'మూడుసార్లు ఎన్నికైన మీ ముఖ్యమంత్రిని మోదీ అధికార అహంకారంతో అరెస్టు చేశారు. అందరినీ అణిచివేసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు చేసిన ద్రోహం. మీ ముఖ్యమంత్రి ఎప్పుడూ మీ వెంటే ఉన్నారు. జైలు లోపల అయినా బయట అయినా, ఆయన జీవితాన్ని దేశానికి అంకితం చేశారు. ప్రజలే సుప్రీం. ప్రతిదీ వారికి తెలుసు. జై హింద్' అని హిందీలో ట్వీట్ చేశారు.

# ఇస్రో 'పుష్పక్' రాకెట్ ప్రయోగం గ్రాండ్ సక్సెస్



**కర్ణాటక :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ఘనత సాధించింది. ఇస్రో తయారు చేసిన 'రీయూజబుల్ లాంచ్ వెహికల్' ప్రయోగం నేడు మంచి సక్సెస్ సాధించింది. నేటి (శుక్రవారం) ఉదయం కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ ప్రయోగం నిర్వహించింది. గాల్లోకి ఎగిరిన అనంతరం ఈ రాకెట్ సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ అయింది. ఆర్ఎల్వీ ప్రయోగం ద్వారా అంతరిక్ష యాత్రల ఖర్చు తగ్గడంతో పాటు లాంచింగ్ రాకెట్‌లను తిరిగి వాడుకునేందుకు గానూ ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. అలాగే దేశీయ సాంకేతిక సామర్థ్యాలను విస్తృతం చేసేందుకు ఆర్ఎల్వీ ఉపయోగపడనుంది. పునర్వినియోగ ప్రయోగ రాకెట్‌ల తయారీ భారత్ చరిత్రలో మరో మైలురాయి అని ఇస్రో పేర్కొంది.

రెక్కలతో తయారు చేసిన ఈ రాకెట్‌కు పుష్పక్ అని ఇస్రో నామకరణం చేసింది. ఐఏఎఫ్‌కు చెందిన చినూక్ హెలికాప్టర్‌లో తొలుత ఆర్ఎల్‌వీని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి అక్కడి నుంచి వదిలిపెట్టారు. అనేక ఇబ్బందులు ఎదురైనా కూడా వాటన్నింటినీ అధిగమించి మరీ నిర్దేశిత మార్గంలో చక్కగా ఆర్ఎల్‌వీ ల్యాండ్ అయ్యింది. రన్‌వేపై చక్కగా ల్యాండ్ అయిన మీదట.. బ్రేక్ పారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టమ్ సాయంతో స్వయంగా ఆగిపోయింది. ఈ మిషన్‌ను చేపట్టడంలో విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌కు ఇస్రో ఇనర్షియల్ సిస్టమ్స్ యూనిట్, లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ సహకరించాయి. అలాగే ఐఏఎఫ్, ఏడీఈ, ఏడీఆర్‌డీఈ, సీఈఎంఐఎల్ఏసీ తమ వంతు సహకారాన్ని అందించాయి. ప్రయోగం సక్సెస్ సాధించిన నేపథ్యంలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ శాస్త్రవేత్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. గత ఏడాది ఇస్రో ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్-01ను పూర్తి చేసింది. ఎల్ఈఎక్స్-01లో ఉపయోగించిన బాడీ, ఫ్లైట్ సిస్టమ్స్‌నే తాజా ప్రయోగంలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు వాడారు.

# భూటాన్‌లో ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటన

**– 'డ్యూక్ గ్యాల్పో' పౌర పురస్కారం అందుకున్న మోదీ**

**ఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భూటాన్ చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లిన మోదీ ఆ దేశ రాజధాని థింపులో ల్యాండ్ అయ్యారు. తాజా పర్యటనలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. అదేవిధంగా రెండు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలకు మోదీ హాజరుకానున్నారు. తాజా పర్యటనలో భాగంగా ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'డ్యూక్ గ్యాల్పో'ను మోదీకి అందజేశారు. ఈ అవార్డును మోదీకి 2021లోనే ప్రకటించారు. అప్పటి నుంచి ఆ దేశానికి వెళ్లే అవకాశం ప్రధానికి రాలేదు. ఇప్పుడు ఆ అవార్డును భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ చేతుల మీదుగా మోదీ స్వయంగా అందుకు



న్నారు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేసినందుకు, కొవిడ్ సమయంలో తొలి విడతలోనే 5 లక్షల టీకాలను అందజేయడం వంటి చర్యలు తీసుకొన్నందుకు గానూ మోదీకి ఈ అవార్డును ప్రదానం చేస్తున్నారు. కాగా, వాస్తవానికి మోదీ నిన్ననే భూటాన్ వెళ్లాల్సి ఉంది. అయితే, అక్కడ ప్రతికూల వాతావరణ

# రూ.లక్షకు మించి డ్రా చేస్తున్నారా..

**- ఎన్నికల సంఘం హెచ్చరిక తెలుసా..**

**ఢిల్లీ:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ అక్రమంగా తరలిస్తున్న డబ్బును కట్టడి చేయడంపై ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ఈ క్రమంలో బ్యాంకులకు ఈసీ కొన్ని సూచనలు జారీ చేసింది. బ్యాంక్ ఖాతాలో రూ. 1 లక్ష కంటే ఎక్కువ డిపాజిట్ చేయడం లేదా విత్‌డ్రా చేస్తే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలి. గత రెండు నెలల్లో అటువంటి డిపాజిట్లు లేదా ఉపసంహరణలు చేయని వారికి ఈ నియమం వర్తిస్తుంది. ఇది కాకుండా ఏదైనా బ్యాంకు ఖాతా నుంచి రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు డ్రా చేస్తే దాని సమాచారాన్ని జిల్లా ఎన్నికల అధికారి, ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారికి అందజేయాలి. అలాగే బ్యాంకులన్నీ అనుమానాస్పద లావాదేవీల గురించి జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలి. ఈసీ నియమించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీతో జరిగిన సమావేశంలో ఎన్నికల వ్యయానికి సంబంధించి



ప్రధాన ఎన్నికల అధికారి ఈ సూచనలు చేశారు. ఇందులో దాదాపు ప్రధాన బ్యాంకులకు చెందిన 51 మంది అధికారులు పాల్గొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి ఎన్నికల ఖర్చుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరవాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థి తన పేరుతో లేదా ఏజెంట్‌తో కలిసి ఉమ్మడి ఖాతాను కూడా తెరవవచ్చు. బ్యాంక్ లేదా పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లు ఓపెన్ చేయాలని అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది ఈసీ. ఎన్నికల సమయంలో పట్టుబడ్డ నగదు తీసుకువెళ్లేందుకు క్యూఆర్ రసీదును ఈఎస్ఎంఎస్ పోర్టల్ నుంచి రూపొందించి నగదు రవాణా చేసే వాహనంతో పాటు వచ్చే అధికారులు, ఉద్యోగులకు అందజే యాలని సూచించింది. దీన్ని తనిఖీ సమయంలో చూపాలి. నగదు సమాచారం క్యూఆర్ రసీదుతో సరిపోలకపోతే దాన్ని ఉల్లంఘనగా పరిగణిస్తారు.




## ఎయిర్ ఇండియాకు 80 లక్షల జరిమానా: డీజీసీఏ

ఎయిరిండియా విమానయాన సంస్థకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శుక్రవారం పెద్ద మొత్తంలో జరిమానా విధించింది. పౌర విమానయాన నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా రూ.80 లక్షలు జరిమానా విధించినట్లు డీజీసీఏ పేర్కొంది. జనవరిలో ఎయిర్‌లైన్స్‌లో నిర్వహించిన తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించినట్టు గుర్తించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. ఎయిరిండియా సంస్థ 60 ఏళ్లు పైబడిన సిబ్బందికి కూడా కొన్ని సందర్భాల్లో విధులు అప్పగించిందని.. ఇది సీఏఆర్ నిబంధనలకు విరుద్ధం అని డీజీసీఏ తెలిపింది. ఆపరేటర్లకు వారాంతపు విశ్రాంతి కోసం తగినంత సమయం ఇవ్వడం లేదని, అల్ట్రా-లాంగ్ రేంజ్ విమానాలు నడిపే ముందు, తర్వాత సిబ్బందికి విశ్రాంతిని అందించే నిబంధనల్ని ఎయిరిండియా ఉల్లంఘించిందని పేర్కొంది. వీటితో పాటు శిక్షణ రికార్డులను తప్పుగా నమోదు చేసిన సందర్భాలు గుర్తించామని డీజీసీఏ తెలిపింది. దీనిపై మార్చి1న సంస్థకు నోటీసు జారీ చేశామని, ఆ సంస్థ ఇచ్చిన సమాధానం తర్వాత రూ.80లక్షలు జరిమానా విధించినట్లు పేర్కొంది.

## 6.5 తీవ్రతతో ఇండోనేషియాలో భూకంపం



ఇండోనేషియాలో భారీ భూకంపం వచ్చింది. జావా ద్వీపం సమీపంలో వచ్చిన భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.5గా నమోదైంది. రాజధాని జకార్తాలో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. భూకంప తీవ్రతకు భవనాలు కూలిపోయాయి. రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. జావా ద్వీపం ఉత్తర తీరంలో బవెన్ ద్వీపానికి సమీపంలో భూమి లోపల 8 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. ఇండోనేషియా కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:52 గంటలకు భూకంపం సంభవించింది.

ఇండోనేషియాలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. కాగా 2021 జనవరిలో సులవేసి ద్వీపాన్ని భూకంపం కుదిపేసింది. సుమారు 100 మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. 2018లో సులవేసిలోని పాలూలో 7.5 తీవ్రతతో సంభవించిన భూకంపంతో.. సునామీ కారణంగా 2,200 మందికి పైగా మరణించారు. 2004లో అదే ప్రావిన్స్‌లో 9.1 తీవ్రతతో వచ్చిన భూకంపం, సునామీకి ఇండోనేషియాలో 1.70 లక్షల మందికి పైగా మరణించారు.

# భారీ నష్టాలో యాపిల్ షేర్



ప్రముఖ టెక్ కంపెనీ యాపిల్‌పై అమెరికా ప్రభుత్వం దావా వేసింది. మార్కెట్‌లో యాపిల్ అక్రమ గుత్తాధిపత్యాన్ని కొనసా గిస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. అంతేకాదు పోటీ కంపెనీలను మార్కెట్ నుంచి దూరంగా ఉంచడం, ధరలను నియంత్రించడం వంటి అంశాలను కూడా ప్రస్తావించింది. అమెరికా ప్రభుత్వం యాపిల్‌పై యాంటీట్రస్ట్ చట్టాలను ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేసింది. యుఎస్ జస్టిస్ డిపార్ట్‌మెంట్, 16 రాష్ట్ర అటార్నీ జనరల్‌లు గురువారం ఆపిల్‌పై యాంటీట్రస్ట్ దావా వేశారు. యూరప్‌లో ఈ కంపెనీ ప్రాంతం డిజిటల్ మార్కెట్ల చట్టానికి లోబడి ఉందా లేదా అనే దానిపై పరిశీలనను ఎదుర్కొంటోంది.

ఈ క్రమంలో యాపిల్ షేర్ ప్రైస్ అమెరికా స్టాక్ మార్కెట్‌లో భారీగా పడిపోయింది. గురువారం యాపిల్ కంపెనీ షేర్లు 4.1 శాతం పడిపోయాయి. దీంతో ఒక్కరోజులోనే కంపెనీ మార్కెట్ విలువలో దాదాపు 113 బిలియన్ డాలర్ల(రూ.9.4 లక్షల కోట్లు) మేర క్షీణించింది. గత దశాబ్దంలో భారతదేశంలో యాపిల్ ఉత్పత్తి వేగంగా పెరిగింది. 2022-23లో 998 మిలియన్ డాలర్ల నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-డిసెంబర్ మధ్య స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 3.53 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అయితే యాపిల్ విచార ణకు రావడం ఇదే మొదటిసారి కాదు. పోటీదా రులను అణచివేసి తమకు లబ్ధి చేకూర్చుతు న్నారనే ఆరోపణలను కంపెనీ, దానికి సంబం ధించిన వ్యక్తులు అనేక ఏళ్లుగా ఎదుర్కొంటున్నా రు అయినప్పటికీ యా పిల్ ఉత్పత్తులు మరింత ప్రాచుర్యం పొందాయి. యాపిల్ పోటీని నియం త్రించడానికి అనేక విధానాలను అనుసరించ డం ద్వారా యాంటీట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిం చిందని అమెరికా చెబుతోంది. ఇది డిజిటల్ వాలెట్ల వంటి దాని ఉత్పత్తులతో పోటీపడే అప్లికేషన్‌లను అందించకుండా ఇతర కంపెనీ లను నిరోధించిందని అంటున్నారు.

యాపిల్ తన పరికరాలలో వినియోగదా రుల అనుభవాన్ని కఠినంగా నియంత్రిస్తుందని విమర్శకులు తెలిపారు. పోటీదారుల కంటే తన స్వంత ఉత్పత్తులు, సేవలకే ప్రాధాన్యతనిస్తుం దని వెల్లడించారు. ఒకేసారి అనేక కేసులు వెలుగులోకి వస్తే, ఈ కంపెనీ నష్టాలను చవిచూడక తప్పదని యాంటీట్రస్ట్ ప్రొఫెసర్ బిల్ కోవాసిక్ అన్నారు. కంపెనీ ఈ కేసులో గెలిచినా, వారు ఇతర మార్గాల్లో ఓడిపోయే అవకాశం ఉందని వెల్లడించారు.

# ట్రంప్ ఆస్తుల జప్తుకు రంగం సిద్ధం



అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటి వరకు ఎలాంటి యత్నం చేయకపోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హటన్‌లోని ఆయన ప్రైవేటు ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి. ఆస్తుల విలువపై ఏళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారెంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు.

సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్కు వచ్చివెళు తుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్సో 75,000 చదరపుటడుగుల క్లబ్ హౌస్ ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు.

ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.692.4 కోట్లు) అదనంగా చెల్లించాలని మన్హాటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది.

# ఫిలిప్పీన్స్ శాస్త్రవేత్తల నౌకను అడ్డుకున్న చైనా




దక్షిణ చైనా సముద్రంలో ఫిలిప్పీన్స్ శాస్త్రవేత్తలతో వెళుతున్న ప్రభుత్వ నౌకలను చైనా కోస్టుగార్డ్ నౌక అడ్డుకుంది. శుక్రవారం ఫిలిప్పీన్స్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందంతో ఉన్న నౌకను సైనిక హెలికాప్టర్‌తో కలిసి చైనా కోస్ట్‌గార్డ్ నౌక అడ్డుకుంది. దీంతో కొన్ని గంటలపాటు ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫిలిప్పీన్స్ ప్రభుత్వానికి చెందిన ఈ నౌకలు సముద్రంలోని ఇసుక దిబ్బల ప్రాంతంలో పరిశోధనల కోసం శాస్త్రవేత్తలను తీసుకెళుతున్నట్లు ఆ దేశ ప్రతినిధి తెలిపారు. నౌకకు దగ్గరగా వచ్చి తమను అడ్డుకునే ప్రయత్నం చేసిందన్నారు. కాగా, ఈ ఆరోపణలను చైనా ఖండించింది.

దక్షిణ చైనా సముద్రజలాల్లో ఉండే ఇసుక దిబ్బల ప్రాంతంలో 34 మంది ఫిలిప్పీన్స్ దేశస్థులు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు చైనా కోస్టా గార్డ్ గుర్తించింది. వారిని అక్కడినుంచి వెళ్లిపోవాలని పలుమార్లు హెచ్చరించినట్లు చైనా అధికారి గాన్ యు తెలిపారు. ఆయన వ్యాఖ్యలను ఫిలిప్పీన్స్ తోసిపుచ్చింది. "చైనా కోస్టుగార్డు మరో అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. సుమారు 4 గంటల పాటు మా నౌక సమీపానికి వచ్చి హారన్ మోగిస్తూ, సైనిక హెలీకాప్టర్‌తో కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. మా శాస్త్రవేత్తల పరిశోధనను అడ్డుకున్నారు అని ఫిలిప్పీన్స్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి జైటర్రీలా తెలిపారు.

గత ఏడాదిగా దక్షిణ చైనా సముద్ర తీరంలో ఫిలిప్పీన్స్- చైనా మధ్య వివాదం తీవ్రమైంది. ఈనెల మొదట్లో ఇరుదేశాల కోస్ట్ గార్డ్ నౌకలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో మనీలాకు చెందిన నౌక స్వల్పంగా దెబ్బతింది. వరుస ఘటనల నేపథ్యంలో ఫిలిప్పీన్స్‌కు అమెరికా మద్దతు పలికింది. ఆ దేశ సైనికులు, విమానాలు, నౌకలపై చైనా దాడి చేస్తే సహించేది లేదని, తన వ్యూహాత్మక మిత్ర దేశానికి అండగా వస్తానని ప్రకటించింది.



# మనిషికి పంది కిడ్నీని అమర్చిన అమెరికా వైద్యులు..

దేశంలో వైద్య సదుపాయాలు సరిగ్గా లేనపుడు.. పేషంట్ల ప్రాణాలు చిటుక్కున గాల్లో కలిసిపోయేవి. ఆ తర్వాత అవయవమార్పిడి విధానం వచ్చాక.. దాతలు లేదా చనిపోయిన వ్యక్తుల నుంచీ సేకరించిన అవయవాలను అవసరమైన వారికి మార్చి.. వారి ప్రాణాలను కాపాడుకునే వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఇప్పుడు.. జంతువుల అవయవ మార్పిడి ద్వారా మానవుల ప్రాణాలను రక్షించే ప్రయత్నాలు చేస్తున్నారు వైద్యులు. ఇందులో భాగంగా.. అమెరికా వైద్యులు మరో అడుగు ముందుకేశారు.

బ్రతికి ఉన్న పందినుంచి సేకరించిన కిడ్నీని.. జన్యు సవరణ చేసి 62 ఏళ్ల పేషంట్ కు అమర్చారు. బ్రతికి ఉన్న పంది కిడ్నీని ఒక మనిషికి అమర్చడం ఇదే తొలిసారి అని.. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ డాక్టర్లు తెలిపారు. జంతువుల అవయవాలను మనిషికి అమర్చి.. వారి ప్రాణాలను రక్షించాలన్న ఆశతో ఈ ప్రయోగాలు మొదలయ్యాయి. తొలుత బ్రెయిన్ డెడ్ అయిన పేషంట్లపై ఈ ప్రయోగం చేశారు. మార్చి 16వ తేదీన స్లేమాన్ అనే పేషంట్ కు సుమారు 4 గంటల పాటు శ్రమించి ఈ శస్త్రచికిత్స చేశారు. ఆయనకు రెండు కిడ్నీలు పాడయ్యాయి. 7 సంవత్సరాలుగా డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకున్నాక.. 2018లో ఇదే ఆస్పత్రిలో మొదటి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్నాడు.

ఐదేళ్ల తర్వాత.. అదీ ఫెయిల్ కావడంతో 2023 మే లో మళ్లీ డయాలసిస్ కు వెళ్లాడు. అతను కోలుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. డి క్లాటింగ్, సర్జికల్ రివిజన్ల కోసం ప్రతి రెండు వారాలకొకసారి ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇది అతని జీవితాన్నిచాలా ప్రభావితం చేసింది. చివరికి పంది కిడ్నీ మార్పిడి చేయించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇది సక్సెస్ అయితే తనలాంటి ఎందరో బాధితులకు ఉపయోగపడుతుందని స్లేమాన్ పేర్కొన్నాడు.

మసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌కు చెందిన ఈజెనెసిస్ ప్రత్యేక పంది కిడ్నీని అందించింది. ఆ కిడ్నీలో మనిషికి హాని కలిగించే జన్యువులను తొలగించి.. మానవ జన్యువులను అమర్చి సవరించారు. ప్రస్తుతం స్లేమాన్ యాంటి రిజెక్షన్ ను తీసుకుంటున్నాడని, తాజాగా మార్చిన కిడ్నీ ఎంతకాలం పనిచేస్తుందో స్పష్టంగా తెలియదని వైద్యులు తెలిపారు. అయితే ఇప్పటికైతే స్లేమాన్ ఆరోగ్యం బాగానే ఉందని చెప్పారు. ఇది సక్సెస్ అయితే.. ఎంతోమంది మిలియన్ల కిడ్నీ రోగులకు లైఫ్ లైన్ ను అందిస్తుందని వైద్యులు అభిప్రాయపడ్డారు.


విశాఖలో 200 కిలోల
గంజాయి స్వాధీనం
గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు
JAGAN MADE AP
DRUG
CAPITAL OF INDIA
హైదరాబాద్ డ్రగ్స్ కేసులో
వైసీపీ నేత కుమారుడు!
గంజాయి స్మగ్లింగ్‌కు
అడ్డాగా నగరం
492 కిలోల గంజాయి పట్టివేత: ఎస్పీ
రూ.5 కోట్ల విలువైన
గంజాయి స్వాధీనం
డ్రగ్స్‌కు అడ్డాగా 'నెల్లూరు'
ఆర్టీసీ బస్సులో గంజాయి లభ్యం
పోలీసులు తనిఖీ చేసినా గుర్తించని వైనం
#JaganForDrugs